రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును

పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు

చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 103 | శుక్రవారం 16 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 103 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 FRIDAY MAY 2025 PAGES : 8 Rs :2-00

## ఏపీలో 19 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం..

### 35 వేల ఉద్యోగ అవకాశాలు



అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఆరు ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ ఎస్ఐపీబీ సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్ళు, గదుల కొరత ఉందన్న ముఖ్యమంత్రి.. పెద్దవత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని వెల్లడించారు.

## పుల్వామాలో కాల్పుల మోత.. ఒక టెర్రరిస్ట్ ఖతం

### అవంతిపురాలో భద్రతా దళాల ఆపరేషన్ సక్సెస్

### నాదేర్ త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు నిఘా వర్గాల సమాచారం

### ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి కార్డన్ సెర్చ్ ప్రారంభించిన భద్రతా దళాలు

### ఇరు వర్గాల మధ్య కొనసాగుతున్న కాల్పులు



న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఈ ఉదయం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఒక ఉగ్రవాదిని భద్రతా బలగాలు మట్టుబెట్టినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దక్షిణ కశ్మీర్‌లోని అవంతిపురా పరిధిలోని నాదేర్ త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న నిఘా సమాచారం భద్రతా దళాలకు అందింది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు గురువారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి నిర్బంధ తనిఖీ ఆపరేషన్ (కార్డన్ సెర్చ్) ప్రారంభించాయి. తనిఖీలు జరుగుతున్న క్రమంలో ఒకచోట దాక్కున్న ఉగ్రవాదులు ఒక్కసారిగా భద్రతా సిబ్బందిపై కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన భద్రతా దళాలు ప్రతిగా కాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య కొంతసేపు భీకరంగా కాల్పులు కొనసాగాయి. ఈ క్రమంలో భద్రతా దళాల కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమైనట్లు సమాచారం. మరో ఇద్దరు, ముగ్గురు ఉగ్రవాదులు చిక్కినట్టు తెలిసింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఎంతమంది ఉగ్రవాదులున్నారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, మిగిలిన ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు వెల్లడించారు. స్థానికులను అప్రమత్తం చేసి, ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచనలు జారీ చేశారు.

## అందుకే కులగణనకు ప్రధాని మోదీ అంగీకారం: రాహుల్ గాంధీ



దర్భంగా: దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. " ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసు" అని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై కేంద్రం హామీ... సుప్రీంకోర్టులో విచారణ వాయిదా



న్యూఢిల్లీ : వక్ఫ్ ఆస్తుల విషయంలో గానీ, వక్ఫ్ బోర్డు సభ్యుల నియామకంలో గానీ ఎలాంటి మార్పులు చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు మరోసారి హామీ ఇచ్చింది. వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయడం లేదా వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను సభ్యులుగా చేర్చడం వంటి చర్యలు చేపట్టబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ రెండో అత్యున్నత న్యాయాధికారి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనానికి తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ తదుపరి విచారణ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. వక్ఫ్ (సవరణ) చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ ఏ.జి. మసీహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. చట్టం అమలుపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలంటే సుదీర్ఘ విచారణ అవసరమని పిటిషనర్లు కోరడంతో, ధర్మాసనం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. వక్ఫ్ చట్టం, 1995 చెల్లుబాటును సవాలు చేసే పిటిషన్లను స్వతంత్రంగా విచారిస్తామని కూడా ధర్మాసనం స్పష్టం చేసింది. వక్ఫ్ చట్టం దుర్వినియోగాన్ని అరికట్టేందుకే సవరణలు తెచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం తన ప్రాథమిక అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, దేశంలోని వక్ఫ్ బోర్డుల నిర్వహణ పారదర్శకంగా జరగాలనేదే తమ ఉద్దేశమని తెలిపింది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భూములను కూడా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించిన ఉదంతాలున్నాయని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణను ఆధునికీకరించేందుకే ఈ సవరణలు తెచ్చామని, ఇవి కేవలం పరిపాలనాపరమైనవే తప్ప, ఇస్లాం మత విశ్వాసాలు లేదా ఆచారాలకు సంబంధించినవి కావని కేంద్రం వాదించింది.

**వక్ఫ్ అంటే...**

ఇస్లామిక్ చట్టాలు, సంప్రదాయాల ప్రకారం మసీదులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి మతపరమైన లేదా ధార్మిక ప్రయోజనాల కోసం ముస్లింలు చేసిన దానం లేదా విరాళమే 'వక్ఫ్'.

## జగన్ సొంత జిల్లాలో వైకాపాకు షాక్..




కడప: మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో వైకాపాకు గట్టి షాక్ తగిలింది. మైదుకూరు మున్సి పల్ ఛైర్మన్ చంద్ర వైకాపాకు రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటున్న ఆయన..నేడు గుడ్‌బై చెప్పారు. జగన్‌తో మాట్లాడిం చాలని గత మూడునెల లుగా మాజీ ఎమ్మెల్యేను కోరుతు న్నా పట్టించుకోవడం లేదని చంద్ర తెలిపారు. అనుచరుల అభిప్రాయం మేరకు భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఆయన తెదేపా లేదా జనసేనలో చేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

**మడకశిరలోనూ..**

శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలోనూ వైకాపాకు షాక్ తగిలింది. మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో మున్సిపాలిటీ పీఠాన్ని ఆ పార్టీ కోల్పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులకు ఛైర్‌పర్సన్ లక్ష్మీనర్సమ్మ, వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి పదేపదే ఆటంకం కలిగిస్తుండటంతో విసిగిపోయిన పలువురు కౌన్సిలర్లు కొన్నిరోజుల క్రితం తెదేపాలో చేరారు. మున్సిపాలిటీని ప్రగతి పథంలో నడిపేందుకు సరైన నాయకత్వం అవసరమని భావించి ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌లపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై అధికారులు నేడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సహా 15 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు అధికారులు

## వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లోకేశ్



అమరావతి: ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. ఈరోజు ఉదయం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేశ్... ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణకు ఎవరు పాకులాడారో వాటిని చూస్తే తెలుస్తుంది!: జైశంకర్



న్యూఢిల్లీ : ఇటీవల ఉద్రిక్తతల అనంతరం కాల్పుల విరమణకు ఎవరు ప్రాధేయపడ్డారన్న విషయంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్'గా ఒక సైనిక చర్య అని, కాల్పుల విరమణకు ఎవరు పాకులాడారో సుస్పష్టమని పేర్కొన్నారు. ఈ రోజు ఆయన మాట్లాడుతూ, "కాల్పుల విరమణకు ఎవరు బతిమాలుకున్నారో స్పష్టంగా తెలుస్తోంది" అని అన్నారు. తాము పాకిస్థాన్ మిలిటరీపై దాడి చేయలేదని, కాబట్టి ఆ ఘర్షణలో పాకిస్థాన్ సైన్యానికి జోక్యం చేసుకోకుండా తటస్థంగా ఉండే వెసులుబాటు కలిగిందని జైశంకర్ వివరించారు. "మేము పాకిస్థాన్ సైన్యంపై దాడి చేయడం లేదు. కాబట్టి, పాక్ సైన్యానికి ఆ ఘర్షణ నుంచి వైదొలగి, జోక్యం చేసుకోకుండా ఉండే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఘర్షణ సమయంలో భారత్ కలిగించిన నష్టం, పాకిస్థాన్ కలిగించిన నష్టం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. "మనం ఎంత నష్టం చేశామో, వారు (పాకిస్థాన్) ఎంత తక్కువ నష్టం చేశారో ఉపగ్రహ ఛాయాచిత్రాలు స్పష్టంగా చూపిస్తున్నాయి" అని జైశంకర్ తెలిపారు. ఈ వ్యాఖ్యల ద్వారా, ఆనాటి ఘర్షణల్లో భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిందని, తదనంతర పరిణామాల నేపథ్యంలో పాకిస్థానే కాల్పుల విరమణకు పరిగెత్తుకు వచ్చిందని ఆయన పరోక్షంగా చెప్పారు.

# జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ(( రాయల్ జర్నలిజం))మే 15:

జిల్లాలో చేపట్టిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఏ.ఐ) , రెవెన్యూ, సర్వే, ఏపీఈపీడీసీఎల్, పోలవరం ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి 216 కాకినాడ – కత్తిపూడి, కాకినాడ పోర్టు – అచ్చంపేట, అచ్చంపేట – సామర్లకోట, వాకలపూడి – అన్నవరం వరకు నిర్మించనున్న జాతీయ రహదారులు, నిర్మాణ దశలో ఉన్న రహదారల పనుల పురోగతి, ఇతర భూసేకరణ, టెండర్లు ప్రక్రియలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టినందున రెవెన్యూ, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజనీరింగ్ అధికారులు, సర్వే, విద్యుత్తు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేసి టెండర్ల ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.సమావేశంలో ఎన్.హెచ్.ఎ.ఐ పీడీ డీ.సురేంద్ర, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద, వివిధ మండలాల తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో యు. కొత్తపల్లి - కాకినాడ జిజిహెచ్ మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరణ

కాకినాడ( రాయల్ జర్నలిజం))మే 15: గతంలో యు. కొత్తపల్లి నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వరకూ నేమం, వాకలపూడి మీదుగా బీచ్ రోడ్డు లో నిర్వహించిన ఆర్టీసీ బస్సు సర్వీసు విద్యార్థులకు, మహిళలకు, ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేదని, 5 సంవత్సరాల నుండి ఈ సర్వీసును నిలిపి వేయడం వల్ల ప్రజారవాణా సౌకర్యం లేక తీవ్ర ఇక్కట్లకు లోనౌతున్నామని యు. కొత్తపల్లి వాసులు తమ సమస్యను పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు విన్నవించి, నిలిపివేసిన బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వేంటనే స్పందించి యు.కొత్తపల్లి గ్రామస్తుల కోరిక మేరకుయు. కొత్తపల్లి నుండి కాకినాడ జనరల్ హాస్పిటల్ వరకు కాకినాడ డిపో ద్వారా బస్సు సర్వీసును తక్షణం పునరుద్ధరించాలని కాకినాడ ఆర్టీసీ ప్రజా రవాణా అధికారికి ఆదేశాలు జారీ చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు యు. కొత్తపల్లి –కాకినాడ జిజిహెచ్ ల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునర్ ప్రారంభించి ప్రజలకు అనువైన వేళల్లో రెండు ట్రిప్పులు నడుపుతున్నామని ఆర్టీసీ కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటలో తెలియజేసారు. ఈ బస్సు సర్వీస్ ప్రతిరోజు ఉదయం 06.30 కు కాకినాడలో బయలుదేరి 07.30 కు కొత్తపల్లి వెళ్లి అక్కడ నుండి ఉదయం 7.50 నిమిషాలకు బయలుదేరి ఉప్పాడ, సుబ్బం పేట, నేమాం ,వాకలపూడి లైట్ హౌస్, వలస పాకల, సర్పవరం జంక్షన్ మీదుగా 09.05 కు జిజిహెచ్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. అలాగే ఈ బస్సు సాయంత్రం 4:40 గంటలకు జిజిహెచ్ వద్ద బయలుదేరి 05.55 కొత్తపల్లి వెళుతుందని, తిరిగి కొత్తపల్లిలో సాయంత్రం 06.10 కి బయలుదేరి రాత్రి 07.10 కు కాకినాడ వస్తుందని డిపిటిఓ శ్రీనివాసరావు తెలిపారు.

# అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ : డాక్టర్ చప్పిడి



కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 15: ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలకు ఆరాధ్యుడు సర్ ఆర్థర్ కాటన్ అని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు పెనుగుదురు బ్రిడ్జి వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మ రామ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు అధ్యక్షతన సర్ కాటన్ జయంతి వేడుక నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల ఆ రాజులు మన ప్రాంత రైతులందరికీ దైవ సమానులు ఈరోజు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే మన తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో అత్యున్నత స్థానంలో ఉన్నాయి అంటే అది వారి చలువ ఎందుకంటే 18వ శతాబ్దంలోనే మన స్థితిగతులను అవగాహన చేసుకుని మనకి చాలా మంచిదని ఆ రోజున ఊహించి ధవళేశ్వరం విజ్జేశ్వరం వద్ద భారీ ఆనకట్ట కట్టడం జరిగింది, అలాగే కృష్ణా నదిపై కట్టిన ఆనకట్ట పై కూడా ఆయన పాత్ర ఎంతో ఉంది. బ్రిటిష్ ఆర్మీలో ఉంటూ నీటిపారుదల ఇంజనీరుగా అనేక సేవలందించి 1899లో అయినా పరమపదించారు సుమారు 96 ఏళ్ల పాటు అయినా జీవించారు.మనం ఈరోజు సుభిక్షంగా ఉన్నామంటే సర్దార్ కాటన్ వల్లే అని చెప్పారు కార్యక్రమంలో దక్షిణ భారత మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఆయన ఎప్పుడూ చిరస్మరణీయుడు అని తెలియజేశారు జిల్లా క్యాబినెట్ కోశాధికారి కిరణ్ కుమార్ జనసేన నాయకులు గంటా నాని తదితర సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు

# సర్ ఆర్థర్ కాటన్ మన తెలుగు వారి హృదయాలలో ఎప్పటికీ చిరంజీవి గా నిలుస్తారు: డా అడ్డాల




కాకినాడ ( రాయల్ జర్నలిజం)మే 15: స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన సర్ ఆర్థర్ కాటన్ జయంతి సంధర్భంగా ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"జనరల్ సర్ ఆర్థర్ థామస్ కాటన్ (15 మే 1803 - 24 జూలై 1899) మద్రాస్ ప్రెసిడెన్సీలో పనిచేసిన బ్రిటిష్ సైనిక అధికారి మరియు నీటిపారుదల ఇంజనీర్ అని,మన భారత దేశం అంతటా నీటిపారుదల మరియు నావిగేషన్ కాలువల నిర్మాణానికి కాటన్ తన జీవితాన్ని అంకితం చేశారని, దౌళేశ్వరం బ్యారేజీ ( రాజమండ్రి ), ప్రకాశం బ్యారేజీ మరియు కర్నూలు కడప కాలువ (కెసి కెనాల్) నిర్మించడం ద్వారా ఆయన చాలా మందికి సహాయం చేశారని,1858లో, కాటన్ భారతదేశంలోని అన్ని కాలువలు మరియు నదుల అనుసంధానం వంటి ప్రతిష్టాత్మకమైన ప్రతిపాదనలను ముందుకు తెచ్చారని,భారతదేశంలో ఆయన చేసిన కృషికి ప్రశంసలు లభించాయి మరియు 1877లో ఆయనను %ఖజూ×% ( నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఇండియా )తో సత్కరించారని కోనసీమ భూభాగానికి సాగునీరు అందించడంలో ఆయన చేసిన కృషికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన ఎంతో గౌరవనీయమైన వ్యక్తి అయ్యారని ,ముఖ్యంగా మన గోదావరి జిల్లాల ప్రజల హృదయాలలో ఆయన ఎప్పటికీ చిరంజీవి గా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా ఎస్ స్వరూప్ ,డా నాగేంద్ర, భవానీ ,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఆరాధ్యుడు కాటన్ దొర



కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 15: బ్రిటిష్ పాలకుడైన కాటన్ మహాశయుడు అన్నదాతకు ఆరాధ్యుడిగా గుర్తింపబడ్డారని ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి ఎస్. శ్రీ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కాటన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 మే 1803 లో కాటన్ జన్మించారని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను దక్షిణ ప్రాంతానికి కాలువల శాఖకు ఇంజనీర్ గా నియమించిందని అన్నారు. 19 వ శతాబ్దంలో గోదావరి నదిపై ధవలేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి ఎన్నో లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించారని అన్నారు. అందుకే ఆయనను ఇప్పటికీ అపర భగీరథుడిగా డెల్టా వాసులు కీర్తిస్తారని శ్రీ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

# కుటుంబాలు సమాజానికి పునాది



కాకినాడ ( రాయల్ జర్నలిజం)మే 15: ప్రతి కుటుంబం స్థిరమైన అభివృద్ధికి దోహదపడే వాతావరణం ఉమ్మడి కుటుంబాల ద్వారా లభించి సమాజానికి గట్టి పునాది వేస్తుందని విశ్రాంతి ఉపాధ్యాయులు సత్యవాణి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రతి ఏటా మే 15న అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు. కుటుంబాలు అంటే జీవితం ప్రారంభమయ్యే ప్రదేశమని అన్నారు. ఉమ్మడి కుటుంబాలలో సభ్యుల మధ్య ఉండే ప్రేమ ఎన్నటికీ అంతం కాదని వారి మధ్య ఐక్యత బంధాలు బలంగా ఉంటాయని అన్నారు. మనల్ని ప్రేమించే వ్యక్తులు కుటుంబాల ద్వారా మాత్రమే లభిస్తారని అన్నారు. అందరికీ స్థిరమైన భవిష్యత్తును సాధించడంలో కుటుంబాలు కీలకపాత్ర పోషిస్తున్నందున వాటిని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సత్యవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్. శ్రీ నగేష్ ,ప్రసాద్ నాయుడు, శ్రీలక్ష్మి, సుశీల, తులసి తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ దొరకు జడ్పీ నివాళులు



కాకినాడ ( రాయల్ జర్నలిజం)మే 15: గోదావరి జిల్లాల జల ప్రాణ దాత అయిన సర్ ఆర్థర్ కాటన్ దొర 222 వ జయంతి పురస్కరించుకొని,జిల్లా పరిషత్ ఘన నివాళి అర్పించారు. జడ్పీ కార్యాలయములో గల సర్ అర్థర్ కాటన్ విగ్రహం వద్ద ఆ మహనీయుడు ఈ జిల్లాకు నీటి పారుదల రంగంలో చేసిన సేవలు స్మరించుకొంటూ, వారి జన్మ దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ చైర్పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.యస్.లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్, పంచాయత్ రాజ్ కాకినాడ శ్రీనివాస్ కార్య నిర్వాహక ఇంజినీరు పి ఆర్.ఐ. డివిజన్ మల్లిఖార్జున, ఉపకార్యనిర్వాహక ఇంజినీర్లు పంచాయత్ రాజ్ మరియు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గోన్నారు.

# జీవవైవిధ్య రక్షణ- మానవాళికి పరిరక్షణ

## జీవ వైవిధ్య పరిరక్షణపై అవగాహన - జిల్లా స్థాయి పోటీలు సందడి




కాకినాడ: ( రాయల్ జర్నలిజం))మే 15: మే 22న జరగనున్న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో, స్థానిక శాఖా గ్రంథాలయం, గాంధీనగర్ ప్రాంగణం(వివేకానంద పార్కు)లో గురువారం నాడు జిల్లాస్థాయి చిత్ర లేఖనం, క్విజ్ పోటీలు,ప్రదర్శన (ఎగ్జిబిషన్) కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకూ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుంచి 48 పాఠశాలలు,కళాశాలల నుండి వచ్చిన 218 మంది విద్యార్థుల ఉత్సాహభరిత హాజరుతో ఈ కార్యక్రమం చైతన్యవంతంగా సాగింది.ప్రధాన అతిథిగా హాజరైన రాష్ట్ర జీవవైవిధ్య మండలి ప్రాంతీయ సమన్వయకర్త వి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, "జీవ వైవిధ్యం భూమికి శ్వాస వంటిది. ప్రతి జీవికి భూమిపై హక్కు ఉంది. వాటి సంరక్షణ మన అందరి బాధ్యత" అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.అటవీ శాఖ రెంజర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ, "ప్రతి ఏడాది దాదాపు 10 వేల జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఇది ఆందోళనకరమైన అంశం. మన ఉనికే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉంది" అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు.గ్రంథాలయ పరిపాలనాధికారి ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా మానాలి" అని హితవు పలికారు.చేయుత ఫౌండేషన్ అధ్యక్షులు డా.ఎం.రవి కుమార్,యంగ్ మైండ్స్ అధ్యక్షులు వాకడ వెంకటరమణ,నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె. మహేశ్వరరావులు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి జీవిత భాగం కావాలని సూచించారు.బాల వేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ పర్యావరణ గీతాల ద్వారా కార్యక్రమాన్ని శ్రావ్యంగా తీర్చిదిద్దారు. పప్పెట్రి శిక్షకులు పిల్లి గోవిందరాజులు నిర్వహించిన పప్పెట్రి షో విద్యార్థుల ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో కేసరి శ్రీనివాసరావు,చింతా నారాయణమూర్తి, చిన్నబాబు, జి.సావిత్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో జీవ వైవిధ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.చిత్ర ప్రదర్శనకు విశేష స్పందన ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఆర్ట్స్ అకాడమీ, మండపేట ఆధ్వర్యంలో డా.ఎం.సత్యనందం నిర్వహించిన జీవవైవిధ్య చిత్ర ప్రదర్శన (ఎగ్జిబిషన్) ప్రజల దృష్టిని ఆకర్షించింది. పక్షులు,వృక్షాలు,అడవి జంతువుల విశిష్టతను చిత్ర కళ,మోడల్స్, ఫోటోగ్రఫీ రూపంలో అందించటం ద్వారా పర్యావరణ ప్రేమను ప్రేరేపించే అంశాలను ప్రజల్లో నాటారు.

# ఎన్టీఆర్ అంటే ఒక వైబ్రేషన్

## ఆంధ్రాలో ఉన్నా, అమెరికాలో ఉన్నా, ఢిల్లీలో ఉన్నా అన్నగారు ఆశయాల కోసం పనిచేస్తాం

## శవాన్ని చూసి నవ్వే ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి

## కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్





పత్తిపాడు,మే 15 ( రాయల్ జర్నలిజం)నాగులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ %ు% గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెమ్మసాని తెలుగు వాని గుండెల్లో చెరగని సంతకం వెండి తెరపై నట విశ్వరూపం తెలుగుదేశం పార్టీకి దైవ సమానం నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ చేయడం ఆనందంగా ఉంది.ఎన్టీఆర్ అంటే ఒక వైబ్రేషన్ కాంగ్రెస్ కంచుకోటలను బద్దలు కొట్టిన ఒక సెన్సేషన్ అలాంటి అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం, అన్న గారిని స్మరించుకోవడం అన్నా, ఆయన ఆశయాలను గురించే ఆలోచించదమన్నా ఒక అదృష్టమే. మేము తెలుగుదేశం నాయకులుగా ఆంధ్రాలో ఉన్నా, అమెరికాలో ఉన్నా, ఢిల్లీలో ఉన్నా అన్నగారు ఆశయాల కోసం పనిచేస్తాం. నీతితో, నిజాయితీతో బతుకుతాం. తెలుగువారి పౌరుషాన్ని ఎక్కడైనా ప్రదర్శిస్తాం. తెలుగు వారికి మంచి చేసే విధంగా ఆలోచిస్తాం.అయినా సరే రాష్ట్రంలో ఎన్ని కష్టాలు ఉన్నా సరే వెనకడుగు వేయని నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రతినెలా ఒకటో తారీఖున పెన్షన్లు అందిస్తున్నాం. ఎలక్షన్ ముగిసిన మొదటి రోజు నుంచి పాత మూడు నెలల బకాయిలతో కలిపి ప్రతి నెల రూ. నాలుగువేల పెన్షన్లను ఇచ్చిన ఘనత చంద్రబాబు గారిది. ఆయనకు భిన్నంగా చెట్ల నరికించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి.అలాంటి జగన్మోహన్ రెడ్డికి బెంగళూరులో ప్యాలెస్, హైదరాబాద్లో ప్యాలెన్స్, ఎక్కడ ఉంటే అక్కడ ఒక ప్యాలెస్ ఏర్పాటు



చేసుకుంటున్నారు. శవాన్ని చూసి నవ్వే ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి. చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడు ఉండబట్టే మళ్లీ అమరావతి గాడిన పడుతుంది.మాకు సాధ్యమైనంత వీలుగా ఢిల్లీ నుంచి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుంటూ మన పార్లమెంటుకు నిధులు తీసుకురాగలుగుతున్నాం.కూటమి ప్రభుత్వంపై, మాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒమ్ము చేయకుండా పనిచేయగలమని భరోసా ఇస్తున్నాం.రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇక్కడ నల్లమడ వాగు, పొగాకు రైతుల సమస్యలు, ఇతర సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం.ఈ కార్యక్రమంలో డీ.సీ.ఎం.ఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు , ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ కొర్రపాటి నాగేశ్వరరావు , టిడిపి సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ , టిడిపి మహిళా నాయకులు వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ నివారణ సాధ్యం

## మురుగు నీటి నిల్వలను అరికట్టి దోమలను నివారిద్దాం...

## ప్రజల భాగస్వామంతోనే డెంగ్యూ నివారణ సాధ్యం: జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ



కంచికచర్ల (విజయవాద) మే 15 ( రాయల్ జర్నలిజం)దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని అరికట్టగలుగుతామని అధికారులు, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి ప్రబల కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈనెల 16 తేదీ జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నగర పాలక సంస్థ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి అనంతరం అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు.కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని అరికట్టగలుగుతామన్నారు. దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని, డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా సంక్రమిస్తుందని దోమలు వ్యాప్తిచెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోనేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువైన దోమల ద్వారా మలేరియా ఫైలేరియా డెంగీ, చికున్ గున్యా, మెదడు వాపు, వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయన్నారు. నివాస పరిసరాల ప్రాంతాలలో సాధారణంగా ఆనాఫిలస్, క్యూలెక్స్, ఏడిస్, మాన్సోనియా, ఆర్మిజరిస్ దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. డెంగ్యూ వ్యాధిని వ్యాప్తిచేసే ఆడ దోమ ఉదయం, సాయంత్ర వేళల్లో చెమట పట్టే శరీర భాగాలపై కుట్టి రక్తాన్ని పీల్చుకొని నిల్వ ఉన్న నీటి పై గుడ్లను పెట్టి సంతానోత్పత్తి చేసుకొంటాయన్నారు. ప్రజలు ఉదయం సాయంత్రం వేళల్లో కిటికీలను మూసి ఉంచుకోవడం ద్వారా దోమలు ఇంట్లోకి రాకుండా చూసుకోవాలనన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో మాత్రమే డెంగ్యూ దోమలు సంతానోత్పత్తి చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటిలో, ఆరుబయట నీటి నిల్వలు లేకుండా పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధిక జ్వరం, తలనొప్పి. కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పి, చర్మంపై గుండ్రటి మచ్చలు వంటి లక్షణాలు ఉన్న వారికి వెంటనే డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ పరీక్షలను ప్రైవేట్ ఆసుపత్రులలో కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల ప్రత్యేక ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో కాలువలు కొండల కారణం వలన దోమల బెడద ఎక్కువగా ఉంటుందని నగర పాలక సంస్థ, జలవనరుల శాఖ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు కాలువలను శుభ్రపరచి మురుగు నీటి నిల్వలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియను ప్రతి సచివాయాలనికి అనుసంధానించాలని అన్నారు. అధికారులు ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు బాగస్వామ్యంతో నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్ది డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్, జూల్కె మాసాలలో వర్షాలు పడే సమయంలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పూల కుండీలు, ఖాళీడబ్బాలు, టైర్లు, ప్లాస్టిక్ సీసాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియ అధికారి వి. మోతిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం సుహాసిని, వైద్య ఆరోగ్య శాఖ, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిజిహెచ్ కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

## సూపరింటెండెట్ డాక్టర్ విఠల్ కు వినతి



కాకినాడ,( రాయల్ జర్నలిజం) కాకినాడ ప్రభుత్వ సర్వ జన సామాన్య ఆసుపత్రి నందు ఎఫ్.ఎన్.ఓ, ఎం.ఎన్.ఓ, ఎలక్ట్రిషన్, ఫిట్టర్, ప్లంబర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి విభాగాల్లో పనిచేసే కాంట్రాక్ట్ సిబ్బంది 2021 వరకు నక్షత్ర ఏజెన్సీ అనే కాంట్రాక్టు సంస్థ ద్వారా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో విధులు నిర్వహించేవారు. వీరిని 2021లో అర్ధం తరంగా తొలగించారు. అనంతరం వీరు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ముందు శిబిరం వేసుకుని పోరాటం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే కాంట్రాక్ట్ ఉద్యోగులకు అనుకులంగా విధుల్లోకి తీసుకోవాలని ఉత్తరవులు జారీ చేయడంతో. ఈ ఉత్తర్వులు కాపీని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరూ కలిసి ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణలు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు నాలుగేళ్ల కాలం నుంచి ఈ ఉద్యోగులందరూ ఉద్యోగాలు లేకుండా రోడ్డుపై ఉన్నారని కోర్టు ఆర్డర్ నైనా పరిగణలోకి తీసుకుని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. విధుల్లోకి తీసుకుని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించడానికి వీరిని ఉపయోగి ంచాలని కోరారు. ఇప్పటికే ఆసుపత్రిలో ఈ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉందని వీరిని విధుల్లోకి తీసుకుంటే రోగులకు మరిన్ని సేవలు అందుతాయని అన్నారు. విధుల్లోకి తీసుకునే అంతవరకు పోరాటం మాత్రం కొనసాగుతుందని తెలియజేశారు. వినతి పత్రం తీసుకున్న సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్ మాట్లాడుతూ కోర్ట్ ఆర్డర్ కాపీ అందిన నేపథ్యంలో ఆ పత్రాన్ని డిఎంఇ కి అందజేసి వారి నుంచి ఏ విధమైన డైరెక్షన్స్ వస్తే దానికి అనుగుణంగా మేము వీరిని విధుల్లోకి తీసుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రవ ంలో నాయుడు,పిడుగు గంగాధర రావు,దయా నంద్,దుర్గ లక్ష్మి,అరుణ, వసంత,గోవిందు, భవాని,రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ 1 గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన తరగతులు లో భాగంగా పుస్తక పఠనం

**జగ్గయ్యపేట** ( డెల్టా దర్బార్)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం జగ్గయ్యపేటలో గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం నందు వేసవిజ్ఞాన తరగతులు లలో భాగంగా ది 15.05.2025 5 మొదటిగా పుస్తక పఠనం చేయించినాము గ్రంథాలయ అధికారిని మంచితనం వ్యక్తిత్వం మానవత్వం వాటిపై మహనీయు ల హితోక్తులు చెప్పే విద్యార్థులతో చెప్పించడం జరిగింది అనంతరం యోగ టీచర్ శ్రీమతి లీలావతి యోగ ఆసనాలు వేయించి వారితో చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని శ్రీమతి ఆలేటి ప్రభ ఉపాధ్యాయులు వినోద్ బాబు సిబ్బంది రమేష్ రాము పాల్గొన్నారు .



# 2025 జూలై 5 తేదీన జాతీయ లోక్ అదాలత్

## జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు

విశాఖపట్టణం, మే 15ః జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో జులై 5వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891 - 2560414, 2575046 ఫోన్ నెంబర్లలో, vskpdlsa @yahoo.com, dlsa.vsp@gmail.com, మరియు మండల న్యాయ సేవా సంఘాలు(భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# గౌ"ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కి, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు సమర్పించిన వినతి

## జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంపూర్ణ మద్దత్తు



**జగ్గయ్యపేట**( రాయల్ జర్నలిజం)
బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ %సూ.ఖ%.భాష నేతృత్వం లోని న్యాయవాదుల బృందం గౌ"ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మర్యాద పూర్వకంగా కలిసి న్యాయవాదుల సంక్షేమం మరియు భద్రత కొరకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా వినతిపత్రము సమర్పించారు.ఇందుకు మద్దత్తుగా ఈరోజు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశంలో అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ అనేక సవాళ్ళతో కూడిన న్యాయవాద వృత్తిలో న్యాయవాదులు భద్రతను కోల్పోతున్నారని, అలాగే ప్రభుత్వం మంజూరు చేయవలసిన లా మిత్ర స్టైఫండ్ అందక జూనియర్లు జీవనోపాధి కొరకు తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఇటువంటి సమయంలో బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదుల నిర్ణయం న్యాయవాద వృత్తికి మేలు చేసేవిగా గలవని పేర్కొంటూ వారికి పరిపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,శ్యామల నరసింహ రెడ్డి, చావా రవి, రాయపూడి శ్రీనివాసరావు, మధు, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస గౌడ్, వీరాంజనేయులు, రావూరి ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘డీఎస్సీ పరీక్ష సన్నద్ధతకు 90 రోజుల సమయం ఇవ్వాలి.. దరఖాస్తు గడువు పెంచాలి’ నిరుద్యోగుల విజ్ఞప్తి

అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత నెల 20వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నియామక ప్రక్రియకు దరఖాస్తు గడువు నేటి (మే 15)తో ముగియనుంది. మొత్తం 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీకి ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఇంతపెద్ద మొత్తంలో పోస్టులు తొలిసారి రావడంతో నిరుద్యోగులు ఆశలన్నీ వీటిపైనే పెట్టుకున్నారు. ఈ క్రమంలో డీఎస్సీ గడువు, వయోపరిమితి, జిల్లాకు ఒకే పేపర్ విధానం కోసం అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అభ్యర్థులు నిరసన చేస్తున్నారు.నిరుద్యోగులు పోరాట ఫలితంగా ఏడేళ్ల తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిందని, పరీక్షకు కనీసం 90 రోజులను సమయం ఇవ్వాలని కోరుతున్నారు. వయోపరిమితి 44 నుంచి 47 ఏళ్లకు పెంచాలని కోరుతున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఉండిపోయిన వారికి వయస్సు పెరిగిందన్నారు. అటు తెలంగాణలోనూ ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి 47 ఏళ్లకు పెంచారనీ, ఏపీ కూడా 47 ఏళ్ల వరకు నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే డీఎస్సీలో నార్మలైజేషన్ రద్దుచేసి జిల్లాకు ఒకే పేపర్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు డీఎస్సీ ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 6 నుంచి జులై 6 వరకు మొత్తం నెల రోజులపాటు నిర్వహిస్తామని ఇప్పటికే రాష్ట్ర విద్యా శాఖ స్పష్టం చేసింది. అయితే సరిగ్గా ఇదే తేదీలో కేంద్ర రైల్వేశాఖకు చెందిన ఆర్ఆర్‌బి ఎన్‌టిపిసి నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీ గ్రాడ్యుయేట్ పోస్టుల పరీక్షలు కూడా జరగనున్నాయి. ఈ పోస్టులకు దేశ వ్యాప్తంగా ఏకంగా 1.2 కోట్ల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నో నెలలుగా ప్రిపేరవుతున్న వారు డీఎస్సీ రాయాలా? లేదంటే ఆర్ఆర్‌బీ రైల్వే ఎగ్జాం రాయాలా? అని సందిగ్ధంలో ఉన్నారు. ఒకటి రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి ఉంటుంది. ఇవే కాకుండా పలు బ్యాంకు పరీక్షలు, యూజీసీ నెట్ 2025 పరీక్షలు కూడా జూన్ నెలలోనే జరగున్నాయి. ఏ పరీక్ష రాయాలో ఏది వదులుకోవాలో తెలియక నిరుద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేయాలని నిరుద్యోగులు విజ్ఞప్తులు చేస్తున్నారు

## జడ్జి గారు.. ప్లీజ్.. ఆ విగ్రహాల విలువలో సగం ఇప్పించండి.. అసలు మ్యాటర్ ఏంటంటే..



అమరావతి : అవి పురాతన విగ్రహాలు.. ఏ కాలం నాటివో ఇంకా పురావస్తు శాఖ అధికారులు తేల్చలేదు. అయితే ఆవిగ్రహాల విలువలో కొంత తనకి ఇప్పించాలంటూ ఒక వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హై కోర్టు ఆ విగ్రహాలు ఏ కాలం నాటివో తేల్చాలని చెప్పడంతో అధికారులు ఉరుకు పురుగుల మీద అంచనాలు వేయడం మొదలు పెట్టారు. అసలు విషయం ఏంటంటే.. బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గంలో చందోలు అనే గ్రామం ఉంది. ఈ చందోలు గ్రామమే ఒకప్పుడు చందవోలు పేరుతో ప్రసిద్ధి చెందిన రాజధాని నగరం.. ఈ గ్రామంలో 2013లో అన్వరీ అలీ తన వ్యవసాయ భూమిలో దున్నుతుండగా కొన్ని విగ్రహాలు బయటపడ్డాయి. విగ్రహాలతో పాటు పురావస్తు సామాగ్రి వెలుగు చూసింది.ఇందులో విష్ణు మూర్తి విగ్రహంతో పాటు అమ్మవారి విగ్రహాలు, ఇంకా కొన్ని పూజా సామాగ్రి బయటపడింది. ఈ విషయం తెలియడంతోనే రెవిన్యూ ఉద్యోగులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీటిని బాపట్లలోని సబ్ ట్రెజరీ కార్యాలయానికి తరలించి భద్ర పరిచారు. అయితే ఆ రైతు ఇప్పుడు తమ భూమిలో దొరికిన విగ్రహాల విలువలో ఎంతో కొంత భాగం తనకు ఇప్పించాలంటూ హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హై కోర్టు ఆ విగ్రహాల ఎక్కడున్నావో.. అవి ఏ కాలం నాటివో పరిశీలించాలని అధికారులను ఆదేశించింది.దీంతో పురావస్తు శాఖాధికారులతో పాటు పివిపాలెం తహశీల్దారు వెంకటేశ్వరావు, చందోలు వీఆర్వో అరుణ ప్రసన్న తదితరలు కలిసి బాపట్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఉన్న విగ్రహాలను పరిశీలించారు. ఎన్ని విగ్రహాలున్నాయో లెక్కించారు. మరో రెండు రోజుల్లో పురావస్తు శాఖాధికారులతో కలిసి వాటి విలువ కూడా మదింపు చేయనున్నారు. ఆ విషయాన్ని కోర్టుకు నివేదిక రూపంలో అందించనున్నారు.

## నేను ‘జై శ్రీరామ్’ నినాదానికి వ్యతిరేకం.. నా నినాదం ఇదే: ప్రొఫెసర్ కె.నాగేశ్వర్



హైదరాబాద్: ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ఒక సనాతన మత సమావేశంలో పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయన హిందూ మతానికి వ్యతిరేకం కాదని.. అయితే కొందరు మతాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. జై శ్రీరామ్ నినాదాన్ని వ్యతిరేకిస్తూ జై సీతారామ్ నినాదాన్ని సమర్థించారు. పురుషాధిక్యతను ఖండిస్తూ సీత పాత్రను సమర్థించారు. మహాభారతం, భగవద్గీతలోని అంశాలను ఉటంకిస్తూ మతం పేరుతో జరిగే విద్వేషాలను ఖండించారు. సామాజిక న్యాయం, కుల వ్యవస్థలోని అసమానతలను ఎత్తి చూపుతూ లౌకిక ప్రజాస్వామ్యం కోసం పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ నాగేశ్వరరావు గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు ఉండరు. రాజకీయ విశ్లేషకుడిగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నాడు. ప్రభుత్వాలకు సూచనలు సలహాలు ఇవ్వడంలో దిట్ట. అతడు ఏ సమావేశానికి, కార్యక్రమానికి వెళ్లినా.. అతడి ప్రసంగాన్ని ఎంతో ఆసక్తిగా వింటారు. అతడు మాట్లాడే ప్రతీ మాటలో ఎంతో నిగూఢమైన అర్థం ఉంటుంది. అయితే ఇతన ఒక సనాతన మత సమావేశానికి వెళ్లినప్పటి తన అనుభవాన్ని ఓ కార్యక్రమంలో పంచుకున్నారు. అక్కడ తన అభిప్రాయాలను ఎలా వ్యక్తం చేశారో వివరించారు.ఆయన హిందూ మతానికి వ్యతిరేకం కాదని.. కానీ కొందరు వ్యక్తులు హిందూ మతాన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన అన్నారు. నాగేశ్వర్ రావు అక్కడ జై శ్రీరామ్ నినాదాన్ని వ్యతిరేకించారు. సీతమ్మ తల్లిని రాముడికి దూరం చేస్తున్న భావన సరైంది కాదని వాదించారు. ఆయన జై సీతారామ్ నినాదాన్ని సమర్థించారు. పురుషాధిక్యతను వ్యతిరేకిస్తూ.. సీతమ్మ తల్లి రాముడితో అరణ్యానికి కూడా వెళ్ళిందని గుర్తు చేశారు.హిందూ మతంపై తన అవగాహనను వివరిస్తూ.. మహాభారతంలోని ఒక కథను ఉదహరించారు. వేదవ్యాసుడు మహాభారతాన్ని చెబుతుంటే వినాయకుడు రాశాడని, వినాయకుడు ఒకానొక సమయంలో మహాభారత సారాన్ని ఒక శ్లోకంలో చెప్పమని వేదవ్యాసుడిని అడిగాడని ఆయన అన్నారు. అప్పుడు వేదవ్యాసుడు ‘పరోపకారాయ పుణ్యాయ పాపాయ పరపీడనం’ అనే శ్లోకాన్ని చెప్పాడని.. అంటే పరోపకారం చేయడమే పుణ్యం, ఇతరులను బాధించడం పాపం అని నాగేశ్వర్ వివరించారు. భగవద్గీతలోని శ్రీకృష్ణుడి బోధనలను ప్రస్తావిస్తూ.. ఎవరైతే ప్రేమతో దైవాన్ని పూజిస్తారో వారే ఆయనకు ప్రీతిపాత్రులని, విద్వేషంతో పరమత ద్వేషంతో ఊగిపోయేవారు కాదని అన్నారు.ప్రశ్నించడాన్ని సమర్థిస్తూ.. మహాభారతం కథ ఒక కుక్క ప్రశ్నించడంతో మొదలవుతుందని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థలో ఏకే గోపాలన్ కేసును ఉదహరిస్తూ.. ఒక కుక్క చక్రవర్తిని ప్రశ్నించగలిగితే, ఒక పౌరుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో తప్పు లేదని వాదించారు. మతం పేరుతో జరిగే రాజకీయాలను.. విద్వేషాలను ఖండిస్తూ.. లౌకిక భావాల కోసం, శాంతి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం గురించి మాట్లాడుతూ.. భారతదేశంలో కుల వ్యవస్థలోని అసమానతలను ఎత్తి చూపా రు. అంబేద్కర్ రాజ్యాంగం గురించి చెప్పిన మాటలను ఉదహరిస్తూ.. వైరుధ్యాల సమాజంలో సమానత్వం కోసం పోరా డాలని అన్నారు. చివరగా.. విద్యార్థులు దేశంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకుని.. లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పోరాడాలని నాగేశ్వర్ పిలుపునిచ్చారు.

## మేనకోడలి పెళ్లికి వచ్చి హెూటల్లో విడిది ఉన్న మహిళ.. తెల్లారి రెడీ అవుతుండగా..




అమరావతి : అన్న కూతురు పెళ్లి... అంగరంగ వైభవంగా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. పెళ్లి ఇంటికి బంధువులొచేస్తున్నారు... ఎవరి పనుల్లో వారు నిమగ్నమవగా పేరంటానికి ముస్తాబు అవుతున్నారు మహిళలు.. అలంకరిచుకుందామని ఆభరణాలుంచిన బ్యాగు చూడగా అందులో ఉంచిన బంగారు మొత్తం మాయం. దీంతో లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధితులు. ఏపీలోని రాజంపేట పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజంపేట పట్టణంలో నివాసం ఉంటున్న జోగి సుదర్శన్ రెడ్డి కుమార్తె నందిని వివాహం ఏప్రిల్ నెల 28వ తేదీ రాజంపేటలో జరిగింది. సుదర్శన్ రెడ్డి తిరుపతిలో నివాసం ఉంటున్న తన సోదరి నాగమణిని వివాహానికి ఆహ్వానించాడు. నాగమణి వివాహంలో పాల్గొనడానికి తన కుమార్తెతో పాటు రాజంపేటకు వచ్చింది. నాగమణి ఉండటానికి అన్న సుదర్శన్ రెడ్డి బయట రూములు కేటాయించారు. నాగమణితో పాటు పెళ్లికొచ్చిన ఇతర బంధువులు ఆ రూముల్లో విడిది చేశారు. నాగమణి మేనకోడలి పెళ్లి పనుల్లో నిమగ్నమైపోయింది. ఉదయాన్నే పెళ్లి మండపం వద్దకు వెళ్లడానికి రెడీ అవుతున్న క్రమంలో ఆభరణాలు ధరించడానికి బ్యాగ్ తెరిచి చూడగా వస్తువులన్నీ చెల్లాచెదురుగా. అందులో ఉంచిన 30 లక్షల విలువచేసే 343 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకుండా పోయాయి. దీంతో నాగమణి అన్న సుదర్శన్ రెడ్డికి విషయం తెలిపి ఆ పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్ చెక్ చేయించింది. ఏ విధమైన ఆనవాళ్లు లభించలేదు. దీంతో ఆమె ఏప్రిల్ 29వ తేదీ రాజంపేట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇదే విషయంపై బాధితులు రాజంపేట ఏఎస్పీ రామ్‌నాథ్ హెగ్డేని కలిసి విన్నవించకున్నారు. తమ ఆభరణాలు పోయిన రోజు తాము విడిది చేసిన గది పరిసర ప్రాంతాల్లోని రూములను అన్నిటినీ క్షుణ్ణంగా వెతికామని బాధితురాలు నాగమణి పోలీసులను కోరారు. ఆయా రూముల్లో సోదా చేసే క్రమంలో సమీప రూములో విడిది ఉన్న జోగి సుకన్య అనే మహిళ తన రూములో వెతకనివ్వకుండా తాళం వేసుకొని తమను అడ్డగించిందని ఏఎస్పీకి తెలిపారు. పెళ్లికి వచ్చిన.. వేదిక వద్దకు కూడా రాకుండా అర్ధాంతరంగా వెళ్లిపోవడంపై తమకు పలు అనుమానాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. గత నెల 30వ తేదీ దాదాపు 19 మంది బంధువుల వేలిముద్రలను పోలీసులు సేకరించడం జరిగిందని.. అనంతరం కొందరు కువైట్‌కి వెళ్లిపోవడంపై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని బాధితురాలు నాగమణి వివరించారు. పోలీసులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని తమకు అనుమానం ఉన్న వారి వివరాలను పోలీసులకు అందించారు. ఇలా అన్న పెళ్లికొచ్చి ఆభరణాలు పోగొట్టుకొని ఆవేదన చెందుతుంది బాధితురాలు .. పోలీసులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటుంది.

## నన్ను క్షమించడండి..! కల్నల్ ఖురేషిపై వివాదాస్పద వ్యాఖ్యలు.. తప్పు ఒప్పుకున్న బీజేపీ నేత



న్యూఢిల్లీ : ఆర్మీ ఆఫీసర్ కల్నల్ సోఫియా ఖురేషిపై అభ్యంతరకరమైన వ్యాఖ్య చేసినందుకు మధ్యప్రదేశ్ క్యాబినెట్ మంత్రి కున్వర్ విజయ్ షా బుధవారం క్షమాపణలు చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ, “ఇటీవల నేను చేసిన వ్యాఖ్యలకు సిగ్గుపడుతున్నాను. అంతేకాకుండా నా హృదయం నుండి క్షమాపణలు కూడా కోరుతున్నాను” అని అన్నారు. “కల్నల్ సోఫియా ఖురేషి నాకు నిజమైన సోదరి కంటే ఎక్కువ, ఆమె వారిపై ప్రతీకారం తీర్చుకుంది. నాకు (ఎవరినైనా బాధపెట్టాలనే సంకల్పం లేదా కోరిక లేదు). నేను చెప్పిన దాని గురించి ఎవరైనా చెడుగా భావించినట్లయితే, నన్ను క్షమించండి” అని పేర్కొన్నారు.కాగా అంతకంటే ముందు మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఇండోర్‌లోని మోవ్‌లోని మాన్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఎంపీ క్యాబినెట్ మంత్రి విజయ్ షాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. కల్నల్ ఖురేషిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను హైకోర్టు సుమోటోగా స్వీకరించి, నాలుగు గంటల్లోగా మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డీజీపీని ఆదేశించింది. మోవ్‌లోని మాన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయికుండా గ్రామంలో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో విజయ్ షా చేసిన వివాదాస్పద, అనుచిత వ్యాఖ్యలు వివాదానికి కారణం అయ్యాయి. మే 12న మంత్రి “హల్మా” కార్యక్రమంలో పాల్గొని కల్నల్ ఖురేషిపై వివాదాస్పద వ్యాఖ్య చేశారు. ఆ ప్రసంగానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లంతా బీజేపీ ఎంపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో షా ఇలా అన్నాడు, “మా కుమార్తెల సిందూరాన్ని ధ్వంసం చేసిన వారికి గుణపాఠం చెప్పడానికి ప్రధాని మోదీ వారి సోదరిని పంపారు.” అని పేర్కొన్నారు.కాగా ఈ వివాదంతో ఆయనపై నమోదైన ఎఫ్ఐఆర్ దృష్ట్యా మంత్రి విజయ్ షాను ఎప్పుడైనా తన పదవికి రాజీనామా చేయమని కోరవచ్చు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 152, 196(1)(బి), 197(1)(సి) కింద మాన్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. విజయ్ షాపై చర్యలు తీసుకోవాలని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సైతం ఆదేశించారు. విజయ్ షాపై ఎఫ్ఐఆర్ నమోదు తర్వాత ఆయన రాజీనామా కోసం ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. ముఖ్యమంత్రి నివాసంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బిడి శర్మ, పార్టీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ హితానంద్ శర్మ పాల్గొన్న ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ ముగ్గురు నాయకుల సమావేశ ప్రధాన అజెండా మంత్రి విజయ్ షా రాజీనామా చేసే అవకాశం ఉందని వర్గాలు సూచిస్తున్నాయి.

## ‘పాకెట్ వీటో’ నిర్ణయంపై రాష్ట్రపతి కీలక నిర్ణయం.. 14 ప్రశ్నలతో సుప్రీంకోర్టుకు లేఖ



న్యూఢిల్లీ : ఇటీవల సుప్రీంకోర్టు నిర్ణయం గురించి దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. ఏప్రిల్ 8న తమిళనాడు ప్రభుత్వం జం గవర్నర్ కేసులో, సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. గవర్నర్, రాష్ట్రపతి ఇద్దరికీ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసింది. దీనిపై ప్రతిచర్యలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. ఈ విషయంలో, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇప్పుడు సుప్రీంకోర్టు ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఎటువంటి కాలపరిమితి లేనప్పుడు, కోర్టు అలాంటి నిర్ణయం ఎలా ఇవ్వగలదని రాష్ట్రపతి సుప్రీంకోర్టును నేరుగా ప్రశ్నించారు.వాస్తవానికి రాష్ట్రపతి ఈ అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు నుండి ఆర్టికల్ 143(1) కింద కోరారు. ఇది అసాధారణ రాజ్యాంగ అధికారం. ఈ నిర్ణయంపై సమీక్ష పిటిషన్ దాఖలు చేస్తే, తీర్పు ఇచ్చిన బెంచ్ దానిని సభలోనే తిరస్కరించవచ్చని రాష్ట్రపతికి తెలుసు. అటువంటి పరిస్థితిలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా రాజ్యాంగ వివరణకు సంబంధించిన 14 ముఖ్యమైన ప్రశ్నలను సుప్రీంకోర్టు ముందు ఉంచింది.రాజ్యాంగంలోని 200, 201 అధికరణలు గవర్నర్, రాష్ట్రపతి బిల్లులను పరిశీలించడానికి ఎటువంటి కాలపరిమితిని లేదా విధానాన్ని నిర్దేశించలేదని రాష్ట్రపతి తన లేఖలో స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలు అనేక అంశాలపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. ఇందులో సమాఖ్యవాదం, చట్టాల ఏకరూపత, దేశ భద్రత, అధికారాల విభజన వంటి సూత్రాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ‘డీమ్డ్ అసెంట్’ అనే భావన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధమని రాష్ట్రపతి పేర్కొన్నారు.ఏప్రిల్‌లో జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కోర్టు ప్రత్యేక అధికారాలను ఉపయోగించి తమిళంలో డిఎంకె ప్రభుత్వం, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య నిలిచిపోయిన బిల్లులపై తలెత్తిన ఘర్షణను పరిష్కరించింది. గవర్నర్ 10 బిల్లులను ఆమోదించడానికి నిరాకరించడం చట్టవిరుద్ధం, ఏకపక్షం అని కోర్టు పేర్కొంది. శాసనసభ రెండవసారి ఆమోదించిన బిల్లులను ఆమోదించడానికి రాష్ట్రపతి,యు గవర్నర్‌లకు మూడు నెలల గడువును విధించింది. రాజ్యాంగపరమైన విషయాలపై రాష్ట్రపతి కోర్టులను సంప్రదించాలని కూడా తీర్పు పేర్కొంది.ఈ విషయం విధానాలకు సంబంధించినది. అయితే, సుప్రీంకోర్టు తన సలహా అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి నిరాకరించవచ్చని ధర్మాసనం పేర్కొంది. పూర్తిగా రాజకీయ పరిగణనలతో కూడిన విషయాలలో కోర్టు స్వీయ-విధించిన నియంత్రణను పాటించడం రాజకీయ చిక్కుల సిద్ధాంతానికి అనుగుణంగా ఉంటుంది. అంటే, రాజ్యాంగం కార్యనిర్వాహక శాఖకు మాత్రమే ప్రత్యేక హక్కులు ఇచ్చే పాలనా రంగాలలోకి కోర్టులు ప్రవేశించవు.అయితే, కొన్ని అసాధారణ పరిస్థితులలో, గవర్నర్ బిల్లు ప్రజాస్వామ్య సూత్రాలకు ప్రమాదకరం అనే కారణంతో రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయవచ్చు. అటువంటి చట్టానికి అనుమతి ఇవ్వాలా వద్దా అని నిర్ధారించడానికి రాజ్యాంగం వివరణ అవసరం. రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా లేకపోవడం, రాజ్యాంగ చెల్లుబాటు ప్రశ్నలను కలిగి ఉండటం అనే కారణంతో బిల్లును ప్రధానంగా రిజర్వ్ చేసిన సందర్భాలలో, కార్యనిర్వాహకుడు సంయమనం పాటించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టుకు రాసిన లేఖలో రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించారు రాష్ట్రపతి.

# ధరణి భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్.. కేరళ సంస్థకు బాధ్యతలు అప్పగింత?

హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ లావాదేవీలు ఆన్‌లైన్‌లో జరుపుకునేందుకు వీలుగా 2020 అక్టోబర్‌లో ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. అప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూములకు సంబంధించిన అన్ని రకాల రిజిస్ట్రేషన్‌లు లావాదేవీలు ఈ ధరణి పోర్టల్ ద్వారానే జరిగాయి. ధరణి అందుబాటులోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్ భూములు అన్ని ధరణి పరిధిలోకి వచ్చేశాయి. అయితే, ధరణి పోర్టల్ నిర్వహణ విదేశీ సంస్థలకు అప్పగించడంతో కొందరు ప్రైవేటు వ్యక్తులు రాష్ట్రంలోని భూ రికార్డులను తారుమారు చేసి తమ పేర్లపైకి మార్చుకున్నట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ధరణిలో భారీగా అక్రమాలు జరిగినట్టు గుర్తించింది.ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 15 వేల ఎకరాల విలువైన ప్రభుత్వ భూములు మాయం అయినట్టు ప్రభుత్వం గుర్తించింది. ఈ భూముల విలువల సుమారు రూ.లక్ష కోట్లకుపైగా ఉంటుందని అంచనా వేసింది. అటవీ శాఖ ప్రకారం 22.74 లక్షల ఎకరాలు భూమి మాయమైనట్లు తెలింది. అయితే 2017లో జరిగిన భూరికార్డుల నవీకరణ ప్రకారం తెలంగాణలో 66.67 లక్షల ఎకరాల అటవీ భూమి ఉండాల్సి ఉంటే.. 43.93 లక్షల ఎకరాలే ఉన్నట్లు




అటవీశాఖ తెలిపింది. రికార్డుల ప్రకారం తెలంగాణ అటవీ శాఖ నుంచి 22.74 లక్షల ఎకరాల భూములు మాయమయ్యాయని అధికారులు చెబుతున్నారు.దీంతో వీటిపై నిజాలు నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 2014 ముందున్న పాత రికార్డులను.. ప్రస్తుత స్థితిని పోల్చి సర్వే చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 2014 నుంచి 2023 మధ్య రాష్ట్రంలో జరిగిన భూ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత నివేదిక ఆధారంగా తారుమారు అయిన భూముల వ్యవహారంపై చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## హైవేపై తగలబడిన ట్రావెల్స్ బస్సు.. ఐదుగురు సజీవదహనం!



న్యూఢిల్లీ : ఓ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగి ఐదుగురు ప్రయాణికులు సజీవదహనం అయిన ఘటన ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గురువారం ఉదయం ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. అయితే ఓ ట్రావెల్స్ బస్సు బీహార్ నుంచి ఢిల్లీ వెళ్తుంది. లక్నోలోని కిసాన్‌పాత్ వద్దకు రాగానే ఆ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల కారణంగా బస్సు డోర్స్ అన్ని లాక్ అయిపోయాయి. దీంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్ కండక్టర్ వెంటనే బస్సును పక్కకు ఆపి బస్సు అద్దాలను ధ్వంసం చేసి కిందకు దూకారు.. అప్పటికే మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఐదు మంది ప్రయాణికులు మంటల్లో సజీవదహనం అయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారు, ఇద్దరు మహిళలతో పాటు ఓ వ్యక్తి ఉన్నారు.ఇక బస్సులోంచి తప్పించుకున్న డ్రైవర్, కండక్టర్ మంటల్లో చిక్కుకున్న మిగతా ప్రయాణికులను కాపాడారు. ప్రమాదంపై వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. అయితే ప్రమాద సమయంలో బస్సులో 80 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తోంది.మంటలు చెలరేగిన తర్వాత కూడా బస్సు కిలోమీటర్ వరకు ప్రయాణిస్తూనే ఉందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అయితే బస్సులో మంటలకు చెలరేగడానికి గల కారణాలపై ఇప్పవరకు ఎలాంటి స్పష్టత రాలేదు. బస్సులో ఎమర్జెన్సీ ఎగ్జిట్ లేకపోవడం వల్లనే భారీగా ప్రాణనష్టం జరిగిందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## చేయి విరిగిందని ఆస్పత్రికొస్తే.. ఏకంగా ప్రాణాలే తీశారు!



విశాఖపట్నం : తెలుగు రాష్ట్రాల్లో నకిలీ వైద్యుల దందా నానాటికీ పెచ్చుమీరుతుంది. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను కూడా నయం చేయలేక చేతులెత్తేస్తున్నారు. తాజాగా ఓ మహిళ చేయి విరిగిందని ఆస్పత్రికి వస్తే శస్త్రచికిత్స పేరిట ఏకంగా ఆమె ప్రాణాలనే మింగేశాడో నకిలీ వైద్యుడు. ఈ షాకింగ్ ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా సంగివలసలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం (మే 14) వెలుగులోకి వచ్చింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ నిండుప్రాణం బలి కావడంతో స్థానికుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..విశాఖపట్నం జిల్లా తగరపువలస సమీపంలోని జీరుపేట గ్రామంలో నివాసముంటున్న ఎర్రంశెట్టి రేవతి (22) అనే మహిళ స్వస్థలం అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలోని కొవ్వూరు గ్రామం. ఆమె భర్త జనార్దన్ చిప్పాడ దివీస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. వీరికి నాలుగేళ్లు, తొమ్మిది నెలల కుమారులు ఉన్నారు. రేవతి మే 6న ఇంట్లోని బాత్‌రూంలో జారి కింద పడిపోయింది. దీంతో ఆమె కుడిచేయి విరిగింది. వెంటనే సంగివలస ఎన్నారై (ఏఎన్‌హెచ్) ఆసుపత్రిలో బంధువులు ఆమెను చేర్పించారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పడంతో.. అందుకు అవసరమైన బీమా సదుపాయం ఉన్నట్లు తెలిపారు. అయితే వాటికి సంబంధించిన అనుమతులు వచ్చాకే ఆపరేషన్ చేస్తామని వైద్యులు చెప్పారు. మే 8వ తేదీ సాయంత్రానికి అనుమతులు వచ్చాయి. దీంతో మే 9వ తేదీన ఉదయం శస్త్రచికిత్సకు చేసేందుకు వైద్యులు ఏర్పాట్లు చేశారు. నొప్పి తెలియకుండా ఉండేందుకు మత్తు ఇవ్వగా.. ఆ డోసు కాస్త ఎక్కువై ఆమె కోమాలోకి వెళ్లింది.పరిస్థితి విషమంగా మారడంతో ఆమె భర్త జనార్దన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వైద్యులు ఆయనకు నచ్చజెప్పి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రి వర్గాలే ఆదే నగరంలోని మరో ఆస్పత్రికి మే 10న తరలించారు. అయితే అక్కడ కూడా రేవతి పరిస్థితి మెరుగుపడలేదు. ఆమె ఆరోగ్యం రోజురోజుకీ విషమించడంతో బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అయితే వైద్యుల నిర్లక్ష్యం వల్లనే రేవతి మృతి చెందిందంటూ.. తమకు న్యాయం జరిగే వరకూ పోస్టుమార్టంకు సహకరించేది లేదని మృతురాలి కుటుంబీకులు ఆస్పత్రి ఎందుట నిరసనకు దిగారు. అనంతరం ఎన్నారై ఆసుపత్రి వద్దకు చేరుకుని బుధవారం రాత్రి ఆందోళన చేపట్టారు. రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని సర్ధిచెప్పేయత్నం చేశారు.

## పిఠాపురం వర్మ బర్త్ డే స్పెషల్.. సంచలన పోస్టు.. పవన్ కు షాక్..?



అమరావతి : పిఠాపురం.. ఈ పేరు వినగానే మనకు గుర్తొచ్చేవి రెండు పేర్లు. అవి ఒకటి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. రెండు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ. అందుకే రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని క్రేజ్ పిఠాపురం సొంతం. ఎప్పుడూ ఏదో వార్త ఇక్కడ సంచలనాలు రేపుతూనే ఉంటాయి. గతేడాది జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మొత్తం 175 స్థానాల్లో.. 164 చోట్ల విజయం సాధించిన విషయం తెలిసిందే.అలాగే పిఠాపురంలో పవన్ కల్యాణ్ రికార్డు విజయం సాధించారు. 51 వేల మెజారిటీతో విజయం సాధించారు. పిఠాపురం ప్రజల దీవెనతో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే పవన్ కల్యాణ్ కోసమే మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ.. తన పిఠాపురం సీటును త్యాగం చేసిన విషయం తెలిసిందే. అయితే కూటమి అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ నెరవేర లేదన్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో ఇవాళ పిఠాపురం వర్మ బర్త్ డే సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో ఆయనకు ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. హ్యాపీ బర్త్ డే వర్మ గారు అని హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. ఈ క్రమంలో ఎస్వీఎస్ఎన్ వర్మ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్టు చేశారు. అది ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అటు జనసేన నాయకులు, ఇటు టీడీపీ నాయకులు ఆయనకు విషెస్ చెప్తున్నారు.మరోవైపు వర్మ బర్త్ డే సందర్భంగా ఆయన కుమారుడు పిఠాపురం టీడీపీ యువనాయకుడు గిరిశ్ కీలక పోస్టు పెట్టారు. “ పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న.. ఈ రోజు.. నేను మీలో వ్యక్తిని మాత్రమే చూడలేదు.. ఓ నాయకుడు, దార్శనికుడు, ప్రజల గొంతుకను చూశాను. మీ బలం, మీ త్యాగాలు.. మీ కుటుంబం, మీ ప్రజల పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధత ఎల్లప్పుడూ నాకు స్ఫూర్తినిచ్చాయి. నిజమైన నాయకత్వం ఇంట్లోనే ప్రారంభమవుతుందని మీరు నాకు నేర్పించారు. నాకు మార్గదర్శకంగా ఉన్నందుకు ధన్యవాదాలు. ఈ సంవత్సరం మీరు కోరుకున్న ప్రేమ, బలం తిరిగి వస్తాయి” అని వర్మ కుమారుడు గిరిశ్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## దేశంలోనే అతిపెద్ద రూ.22వేల కోట్ల విద్యుత్ ప్రాజెక్ట్.. ఏపీలో ఆ జిల్లా పంట పండుతుంది!



అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి .తాజాగా అనంతపురం జిల్లాలో భారీ విద్యుత్ ప్రాజెక్టు రాబోతుందని ఏపీ ప్రభుత్వం చెప్పడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగతిని స్పష్టం చేస్తుంది. గుత్తి మండలం బేతపల్లి లో 22 వేల కోట్ల రూపాయలతో రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయబోతుంది.

**ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ప్రోత్సాహకాలు**

ఇది భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక విద్యుత్ కాంప్లెక్స్ అవుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. రేపు మంత్రి లోకేష్ ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా అనేక ప్రోత్సాహకాలను ఇచ్చి ప్రభుత్వం అండగా నిలవనుంది.

**ఆరేళ్ళ తర్వాత ఏపీలో పెట్టుబడులు పెట్టనున్న రెన్యూ**

గతంలో దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో మంత్రి లోకేష్ రెన్యూ చైర్మన్ సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో, ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక విద్యుత్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి మార్గం సుగమమైంది. దాదాపు ఆరు సంవత్సరాల తరువాత ఈ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి రెడీ అయింది.

**భారీ విద్యుత్ ప్రాజెక్ట్ ప్లాన్ ఇలా**

ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టులో భాగంగా మొదటి 587 మెగావాట్ల సౌర విద్యుత్, అలాగే 250 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసి ఆ తర్వాత వీటిని అప్గ్రేడ్ చేస్తారు. ప్రస్తుతం వీటి కోసం 7,000 కోట్ల రూపాయలు పెట్టుబడిని పెట్టాలని నిర్ణయించారు. ఉన్నతీకరణ లో భాగంగా 1800 మెగావాట్ల సౌర విద్యుత్తు, 1000 మెగావాట్ల పవన విద్యుత్, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ కి దీనిని పెంచుతారు.

**వైసీపీ ప్రభుత్వం చేసిన పనితో ఆలస్యంగా విద్యుత్ ప్రాజెక్ట్**

గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో రెన్యూ సంస్థ 777 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు సర్కారుతో ఒప్పందం చేసుకుంది. కానీ వైసీపీ ప్రభుత్వం పి పి ఏ లను రద్దు చేయడంతో ఆ ప్రాజెక్టు ఏర్పాటు కాలేదు. ఇప్పుడు బేతపల్లి లో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించింది.

**బేతపల్లిలో విద్యుత్ ప్రాజెక్ట్ కు రైతుల నుండి భూములు**

రాబోయే ఐదు సంవత్సరాలలో 72,000 మెగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న ఏపీ సర్కార్ ఈ భారీ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు పైన దృష్టి సారించింది. ఈ క్రమంలోని బేతపల్లి లో రైతుల నుంచి ఎకరాకి ఏడాదికి 31 వేల రూపాయల లీజు చొప్పున భూములను తీసుకున్నారు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఐదు శాతం లీజు పెంచేలా ఒప్పందం చేసుకున్నారు ఈ విద్యుత్ ప్రాజెక్టుతో స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

## ఉచిత బస్సు అమలు ముహూర్తం ఖరారు- వారికే, కండీషన్స్ అప్లై..!

అమరావతి : ఏపీలో మరో పథకం అమలుకు ముహూర్తం ఖరారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కానుండటంతో ఎన్నికల హామీల అమలు పైన వరుసగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ పథకం అమలు పైన మంత్రివర్గ ఉప సంఘంతో పాటుగా ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇప్పటికే మార్గదర్శకాలు దాదాపు సిద్ధం అయ్యాయి. తాజా గా జరిగిన టీడీపీ పోలిట్ బ్యూరోలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేసారు.



**అమలు నిర్ణయం :** ఏపీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సిద్ధమైంది. రెండు నెలల కాలం లోనే కర్ణాటక తరహాలో ఏపీలోనూ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని తాజాగా జరిగిన టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశంలో చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే ఈ పథకం అమలు దిశగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసారు. మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు ఈ పథకం అమలు చేస్తున్న కర్ణాటక, తెలంగాణలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఇదే సమయంలో ఆర్టీసీ అధికారులు ప్రభుత్వానికి పూర్తి నివేదిక సమర్పించారు. ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది.

**కసరత్తు :** అధికారులు ఇచ్చిన నివేదికలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, అదనంగా 2,000ల కొత్త బస్సులు అవసరమని అధికారులు అంచనా వేశారు. చాలాకాలంగా ఉద్యోగ నియామకాలు లేక, పదవీ విరమణల కారణంగా ఆర్టీసీలో డ్రైవర్ల కొరత వేధిస్తోంది. కొత్తగా 3,500 మంది వరకు డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలని నివేదికలో పేర్కొన్నారు. ఆర్టీసీ పై భారం మహిళలకు ఉచిత ప్రయాణం అమలుతో ఆర్టీసీకి నెలకు రూ.250 నుంచి రూ.260 కోట్ల వరకు రాబడి కోల్పోనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ప్రతినెలా సర్దుబాటు చేయాల్సి ఉంటుందని తేల్చారు. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతినెలా వచ్చే రాబడిలో 25 శాతం అంటే దాదాపు రూ.125 కోట్లను సర్కార్ తీసుకుంటోంది. ఇకపై ఆ మొత్తాన్ని ప్రభుత్వం తీసుకోకూడదని, అలాగే మిగిలిన రూ.125 నుంచి రూ.135 కోట్లను అదనంగా ప్రభుత్వమే, ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**మార్గదర్శకాలు :** తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి సంధ్యారాణి ఉచిత ఆర్టీసీ పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో ఈ పథకం అమలు కాదని.. జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణ సౌకర్యం ఉంటుందని వెల్లడించారు. తాము ఎన్నికల సమయం లోనూ ఇదే అంశం పైన హామీ ఇచ్చామని చెప్పుకొచ్చారు. కాగా, కర్ణాటక – తెలంగాణలో పూర్తి స్థాయిలో ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అమలు చేస్తున్నారు. కొన్ని కేటగిరీల బస్సులు మినహా అన్నింటా ఈ పథకం అమలు అవుతోంది. దీంతో.. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఈ పథకం అమలు కోసం ఖరారు చేసే మార్గదర్శకాల పైన ఆసక్తి నెలకొంది.

# The high cost of war: Who really wins when young lives are lost?

As tensions between India and Pakistan simmer dangerously close to conflict, the toll is already immense. From billion-dollar defence expenditures to devastated trade, stock market shocks, and rising fuel taxes, the true cost of war is borne not by Generals or Governments — but by the people I am sick and tired of old men sending young innocent boys to die in their wars," said George McGovern, a US senator who was a voice against the Vietnam War.That was indeed a sane voice for warring countries. It is not just young boys, but now girls as well and it has a terrible cost on a country in terms of monetary expense and well-being. So far, it is not a war between India and Pakistan. It is the warming-up process — and it, too, has a cost. Missiles, drones, aircraft, machine guns, rifles, or every bit used for the war has cost — including food for the warring men.Most battleground materials are never collected and left there. It dumps costs on the people of the country that supports a war. A major loss since May 7 is the death of Rajouri's Additional Deputy Commissioner Raj Kumar Thapa in a Pakistan shelling. There have been at least 19 deaths of other civilians and many injured, apart from the losses along the border.Pakistan specialises in low-cost manoeuvres but inflicts heavy losses on India through proxy wars, air space closure, and decoy unarmed or low-explosive drone attacks in swarms near Jaisalmer. It attracts heavy responses from India as it cannot risk not to combat.The common joke is, "Decoy Rs 10 drones face million-dollar action." So how much India might have spent in the first three days of the assault since May 7 can be an approximation.Thirty-two airports closed and many flights were cancelled. Suspension of commercial IPL cricket is expensive. The BSE stock investors have lost Rs 13 lakh crore since May 6. The BSE lost 156 points — Rs 6 lakh crore — on May 6; gained 106 points on May 7; lost 412 points — nearly Rs 5 lakh crore — on May 8; and lost 880 points — about Rs 2 lakh crore — on May 9 as tension mounted.Both currencies of India and Pakistan are under pressure. BrahMos missiles cost between $2.5 to $5.6 million. Smaller missiles cost less. Kamikaze drones cost $500 each. The sorties are never flown alone.Deployment, manning, logistics, and troop movements have separate costs. Precision bombardment with hi-tech drones costs Russia roughly $350,000 per target struck.The Kh-22 air-to-ground missile's target cost is said to be around $1 million. During the low-intensity Kargil conflict, India reportedly spent Rs 14.6 billion per day while Pakistan spent close to Rs 3.7 billion per day.According to an analysis by the UAE-based Foreign Affairs Forum, even a brief conventional war could cost India between Rs 1,460 crore and Rs 5,000 crore per day. A prolonged conflict could trigger massive economic disruptions, with estimated daily losses surpassing $17.8 billion (Rs 1.34 lakh crore). The cost of the present conflict is so heavy that the Government is mulling recovering some of it from common citizens. It is considering doubling excise duty on petrol and diesel to Rs 4 from Rs 2 levied a fortnight back.It is estimated to realise Rs 64,000 crore. This is over the 2025–2026 defence allocation of Rs 6.81 trillion (USD 78.3 billion), a 9.5 per cent rise over 2024–25. Of this, only 26.4 per cent is for new acquisitions.Pakistan increases its 2025–26 military budget by 18 per cent to Pakistani Rs 6.8 lakh crore ($80 billion). About 22 per cent is for new weapons. A report by the Federation of Indian Chambers of Commerce and Industry highlights that ongoing India–Pakistan tensions have significantly limited trade between the two — making it minimal compared to India's trade with neighbours like Bangladesh and Sri Lanka.Following the Pulwama attack, Pakistan's exports to India plummeted from $550 million to just $480,000, while Indian exports — mainly pharmaceuticals, chemicals, and agricultural goods — totalled around $1.2 billion.The India–Pakistan conflict squeezes out 3 per cent of India's economic potential, according to an analysis done by the Mumbai-based think tank Strategic Foresight Group in 2004.In a report titled Cost of Conflict, the group analysed military expenditures of the two countries to conclude that even low-intensity warfare could have "financial costs, human lives and policy losses." Each war — 1948, 1962, 1965, 1971, and 1999 Kargil — cost the nation enormously. Since 1947, each war brought claims of victory — but both sides paid in blood, broken trust, and lost chances for peace. Kashmir remains contested and borders tense. The borders didn't just divide land — they divided minds. Decades later, the quest is if either side truly won, or did both lose what mattered most? Let us take the crucial Peer Panjal Pass.After tough battles and the loss of soldiers' lives, India won and returned it to Pakistan at the negotiating table. By 2003, India had raised its military budget from Rs 560 billion to Rs 653 billion, while Pakistan's increased slightly from Rs 158 billion to Rs 160 billion.Parliament Attack Post the December 13th, 2001 terrorist attack on Parliament House, India spent $600 million between December 2001 and January 2002, and Pakistan $400 million on military preparedness.According to the Strategic Foresight Group, an Indian think tank, the total cost of the standoff — driven by heightened tensions and the looming threat of nuclear conflict — exceeded $3 billion in just a few months.In the 1971 war, around 3,843 Indian soldiers and nearly 8,000 Pakistani soldiers lost their lives, with the conflict ending in India capturing over 93,000 Pakistani prisoners of war. While exact figures on civilian casualties and disappearances are unavailable, the Strategic Foresight Group estimates that the four wars between India and Pakistan directly affected at least one lakh families through human loss.Pakistan reneges repeatedly on its commitment to peace. It foments a terror proxy war, imposing huge costs on India."Although there have been occasional moves toward confidence — building measures and, most recently, toward more open borders for trade, deep mistrust and suspicion mark this sibling rivalry," said a paper by the US-based Atlantic Council, which analysed the opportunity cost of an India – Pakistan conflict, arguing that war is the last thing the subcontinent needs.The remedy is not simple. The common forum, SAARC, has been supine for a decade. Pakistan should be forced to the negotiating table before yet another flare-up.A low-cost war suits Pakistan — but India must call the shots to save young lives, economic growth and the future of the Indian subcontinent. For now the war is paused and that is a sigh of relief but efforts must be made to make it permanent.

# Don't undermine oil self-reliance to fund fertiliser subsidy

The Government should focus on curbing systemic inefficiencies in the fertiliser subsidy regime. Funding fertiliser subsidy by oil money undermines the Fund's core purpose of boosting domestic oil and gas capabilities, jeopardising long-term energy security for short-term fiscal opticsThe Government should focus on curbing systemic inefficiencies in the fertiliser subsidy regime. Funding fertiliser subsidy by oil money undermines the Fund's core purpose of boosting domestic oil and gas capabilities, jeopardising long-term energy security for short-term fiscal optics.For the first time, in the nearly five-decade history of implementing the Fertiliser Subsidy Scheme, the Union Government has decided to dip into the Oil Industry Development Fund (OIDF) to finance a portion of the subsidy requirement under the Scheme. The amount to be drawn from the OIDF is Rs 13,000 crore in the revised estimates (RE) for the financial year (FY) 2024–25 and Rs 24,600 crore in the Budget estimate (BE) for FY 2025–26.In the backdrop of successive and steep increases in the international prices of crude oil and petroleum products since early 1973, and urgent need for achieving progressive self-reliance in petroleum — based industrial raw materials, in 1974, the then Government set up the OIDF by enacting the Oil Industry (Development) Act, 1974.The Act provided for the levy of a cess/excise duty on crude oil (later its ambit was expanded to include natural gas) produced in the country and delivered to the refineries to be utilised for approved schemes in the fields of oil exploration and production, and the refining, marketing and distribution of petroleum products and research and development. In due course, the scope of the Fund was extended to cover other sectors such as the downstream processing of petroleum feedstocks.Fertiliser subsidies are payments made to manufacturers or importers to cover the excess of the cost of production/import and distribution (or cost of supply) over a low maximum retail price (MRP) they are directed by the Union Government to charge from the farmers.The subsidy on each tonne of fertiliser produced (or imported) and sold is the difference between the cost of supply and MRP. Multiplied by the total quantity of fertiliser sold, it gives aggregate subsidy payments.In the case of urea, MRP is under 'statutory' control. The excess cost of supply over MRP is reimbursed to the manufacturer as subsidy which varies from unit to unit depending on the cost. These reimbursements are made under the so-called New Pricing Scheme (NPS).For non-urea fertilisers which are de jure decontrolled, the MRP is 'indirectly' controlled. The Government gives a 'uniform' subsidy on a per-nutrient basis to all manufacturers and importers under the Nutrient Based Scheme (NBS). The latter must deduct this from the cost to arrive at the MRP. All these exercises/determinations are made by the fertiliser ministry to arrive at the estimates of subsidy requirements under each category viz. urea and non-urea fertilisers.During the last five years, the Centre's outgo on fertiliser subsidy has consistently remained well above Rs 100,000 crore — FY 2020–21: Rs 137,000 crore; FY 2021–22: Rs 162,000 crore; FY 2022–23: Rs 251,000 crore; FY 2023–24: Rs 195,000 crore; FY 2024–25: Rs 170,000 crore. For FY 2024–25, while this is the revised estimate (RE) as given by Finance Minister Nirmala Sitharaman in the Union Budget for FY 2025–26 presented on February 1, 2025, she has taken approval for a further Rs 14,100 crore under the supplementary demands on March 10, 2025. That takes the total for the current FY to Rs 184,000 crore. For FY 2025–26, the BE is Rs 167,000 crore.We also see a trend whereby the actual subsidy outgo during a FY is invariably higher than the BE. During FY 2022–23, the actual at Rs 251,000 crore was more than double the BE of Rs 105,000 crore. During FY 2023–24, the actual was Rs 195,000 crore against BE of Rs 175,000 crore. During FY 2024–25, the actual expenditure of Rs 184,000 crore exceeded the BE of Rs 164,000 crore by Rs 20,000 crore. The scenario during FY 2025–26 is unlikely to be different. How is the subsidy funded? Generally, the Government has been



meeting the entire expenses on fertiliser subsidy from the Union Budget.However, during 2008–09 when the bill exceeded Rs 100,000 crore (courtesy of the global financial crisis), it issued 'fertiliser bonds' to fertiliser manufacturers instead of subsidy receivables. Before FY 2020–21, it also took recourse to what in jargon was called 'extra-budgetary resources' or EBRs in short. The glamorous arrangement allowed fertiliser companies to take loans from banks and financial institutions against subsidy dues from the Centre thereby enabling the latter to keep these liabilities off its balance sheet — thus rein in fiscal deficit (FD), albeit artificially.Beginning the FY 2020–21, Sitharaman ended this practice by 'fully' funding the subsidy from budgetary allocation. Now, given the Modi–Government's pledge to pursue its fiscal consolidation drive vigorously (having achieved FD of 4.8 per cent of GDP during FY 2024–25, it has targeted a further reduction in FD to 4.4 per cent for FY 2025–26), it has started feeling the stress. This has prompted the mandarins in the finance ministry to take recourse to funds transfer from the OIDF for meeting a portion of the expenditure on fertiliser subsidy. Is such a transfer justified? Under the Oil Industry (Development) Act of 1974, the funds collected in the OIDF can only be utilised for approved schemes in the fields of oil exploration and production, the refining, marketing and distribution of petroleum products and research and development. Fundamentally, these are like capital expenditures aimed at augmenting indigenous production capabilities — thereby furthering the objective of achieving self-reliance in oil and natural gas (NG). India is dependent on imports to meet over 85 per cent of its requirements of crude oil and 50 per cent of NG currently, so the need to pursue this objective at a greater pace cannot be overstated.To transfer funds from the OIDF for meeting a portion of the expenditure on fertiliser subsidy not only militates against the objective but will also be counter-productive as the spend on fertiliser subsidy is in the nature of revenue expenditure; it will not lead to creation of capital assets.The Government should not ignore this negative fallout in its obsession to trim FD in the short term. Instead of adopting the disingenuous method of pruning FD — this is what transferring funds from a 'dedicated fund' is tantamount to — the Government should look for ways to reduce fertiliser subsidies. Indeed, it is possible to bring about substantial savings. To get a sense, let us look at the Economic Survey (ES) 2015–16. According to the ES, as much as 24 per cent of the subsidy is spent on inefficient producers, 41 per cent is diverted to non-agricultural uses including smuggling to neighbouring countries, and 24 per cent is consumed by larger, presumably richer farmers.That leaves a tiny 11 per cent going to small and marginal farmers who constitute an overwhelming 86 per cent of the total number of farmers and should be eligible to get subsidy. By addressing these leakages/misuses, the Government can bring about a substantial reduction in subsidies.In the last ten years, it has taken several administrative steps such as neem coating of urea, release of subsidy to manufacturers only on fertiliser sale to farmers etc. But, these have failed to make a dent as the root cause remains unaddressed.This has to do with routing subsidy through manufacturers which enables them to sell at an artificially low MRP. This is an open invitation to dubious operators to divert the subsidised material for making illicit gains and no amount of tracking and policing can help in preventing it.The way forward is to stop routing subsidies through fertiliser manufacturers; instead, give them directly to farmers using the DBT (Direct Benefit Transfer) mechanism.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Wah! Canadian oath taking done in Bhagavat Gita!



It is an established fact that Bhagwat Gita is one of the most significant and culturally prominent Hindu mythologies in the Indian community. This has now gained more traction in international market with the latest development that happened in the Canadian Parliament.Anita Anand, a Canadian politician of Indian origin, has been appointed as Canada’s new Foreign Minister. Born to Indian parents who migrated from Punjab, Anand has had a distinguished career in law and politics. She previously served as Canada’s Defence Minister, where she played a key role in national security and military reforms.The interesting thing here is that she took her oath as the foreign minister by placing her hand on the Holi Bhagavad-Gita book.Her new role as Foreign Minister comes at a crucial time, as Canada navigates complex international relations and seeks to strengthen diplomatic ties globally. Anand’s appointment has been welcomed by many, highlighting Canada’s inclusive political landscape and growing recognition of talent from diverse backgrounds.She is known for her strong leadership, integrity, and commitment to public service. With this new role, Anand becomes one of the most prominent figures in Prime Minister Justin Trudeau’s cabinet. Her elevation is seen as a step forward for women and minorities in global politics, especially those with Indian heritage.

# Supreme Court Slams MP Minister Vijay Shah For Remark Against Colonel Sofiya Qureshi

The Supreme Court on Thursday slammed Madhya Pradesh minister Vijay Shah over his controversial comments against Colonel Sofiya Qureshi.During the hearing, CJI BR Gavai said, "A person holding such an office is expected maintain such a decree...every sentence uttered by minister has to be with responsibility."Supreme Court Slams MP Minister Vijay Shah For Remark Against Colonel Sofiya QureshiThe bench expressed serious concern over the minister's conduct, NDTV reported. The court asked: "What sort of comments are you making? You should show some sense of sensibility. Go and apologise in High Court."The court's criticism follows widespread backlash to Shah's comments, which have triggered outrage across political and military circles. An FIR has been registered against the minister, and the Supreme Court refused to put a hold on the High Court's order directing criminal proceedings."Nothing will happen to you in a day. You know who you are," the Supreme Court said and



rejected a plea for interim protection from arrest.The controversy erupted after Shah's speech in Raikunda village, Indore, on May 12. Referring to the recent terror attack in Pahalgam that claimed 26 lives, Shah attempted to highlight a retaliatory act supposedly led by the Indian military.Yogi Adityanath DROPS BOMBSHELL: “Pakistan Se Poochh Lena” BrahMos Missile Used in Operation Sindoo rYogi Adityanath DROPS BOMBSHELL: “Pakistan Se Poochh Lena” BrahMos Missile Used in Operation SindoorYogi Adityanath DROPS BOMBSHELL: “Pakistan Se Poochh Lena” BrahMos Missile Used in Operation SindoorHe insinuated that Prime Minister Narendra Modi had responded to the attack by deploying "a sister of their [terrorists'] community"-a veiled reference to Colonel Sofiya Qureshi-on a military mission."The terrorists made our women widows. In return, Modi ji sent a woman from their community to their homes to avenge the deaths," Shah said. "They stripped and killed our Hindu brothers; we responded in kind."Meanwhile, Vijay Shah apologised after the High Court reprimanded him and ordered to register an FIR against him.In a video, Shah said, "The sentiments of every society have been hurt by my recent statement. For that, I am not only ashamed, sad from the heart, but also apologise." He has referred to Colonel Sofia as "the sister of the country" and said that she has worked above caste and society while performing her national duty. How ever, the demand for his immediate dismissal from the cabinet has intensified

# BJP MLA Says Jagan Will Be Arrested Soon!



The highly controversial Delhi liquor scam saw the arrest of former chief minister, Arvind Kejriwal and his crucial cabinet member. The situation is much more severe with the Andhra Pradesh liquor scam, and the same is being established now.The SIT, which has been commissioned to investigate the case has already arrested Raj Kasireddy and Govindappa(Bharathi Cements director) in the case. The likes of MP Midhun Reddy have been investigated in the recent times.In this context, Jammalamadugu BJP MLA AdiNarayana Reddy has made a very tall projection on this Andhra Pradesh liquor scam.Reddy commented that the Andhra Pradesh liquor scam is 10 times bigger and involves a lot more financial mismanagement than the Delhi liquor scam. He publicly commented that the scam done by Jagan is multiple times bigger than Arvind Kejriwal had done.Then came the attention grabbing statement from the BJP MLA as he said “It is a matter of days before Jagan gets arrested in the Andhra Pradesh liquor scam. He has committed a crime for bigger than anyone else, and he will have to pay the price for the same. I’m sure that he will end up in jail very soon.”Well, Jagan is already battling the legal course of the disproportionate assets cases for the last 12 years, it appears that the AP liquor scam is going to cause more trouble for him. In fact, the Jammalamadugu MLA, who was once a very close associate of the YS family himself is saying Jagan is going to get arrested very soon.

# Interesting Collab: Revanth Reddy And Nagarjuna!



Telangana chief minister Revanth Reddy has called for the first global event in Hyderabad under his tenure, and this is happening in the form of the miss world competition that is currently happening in Hyderabad.This event was launched in a very grand manner by the chief minister, along with his cabinet ministers and other celebrities at the famous Chowmahalla Palace in Hyderabad last night.There was one very interesting observation about this mega event that happened in Hyderabad, and this has something to do with Revanth Reddy and senior actor Nagarjuna Akkineni.It is already known that Revanth Reddy and Nagarjuna have a history in the recent past as the Telangana government took down the N convention that belongs to Nagarjuna. After this seemingly controversial incident, the two of them came together again for the grand dinner that was held in Hyderabad last night. It was very interesting to watch Revanth Reddy and Nagarjuna, alongside each other after the kind of recent history that the two of them had shared.This turned out to be one of the special attractions at the event last night, and the pictures of Revanth and Nagarjuna, along with each other are now going viral on social media.Nagarjuna was the only noted film celebrity to attend the event last night and he appeared to be in good spirits with the chief minister.

# Pakistani Nuclear Base Attacked!

It is already known that the Indian Army had strategically struck the crucial military basis pertaining to Pakistan, and now we have another interesting update on this matter. It is Thank you being established that the nuclear basis of Pakistan have also been strategically struck by the Indian military movement.In a recent interview with Times Now, renowned Austrian military historian Tom Cooper analyzed India’s Operation Sindoor and declared India the clear strategic winner over Pakistan. Cooper highlighted India’s precise airstrikes, including early May 10 attacks on both entrances of Pakistan’s nuclear weapons storage site at Mushaf Air



Base.He stated that these strikes exposed Pakistan’s inability to secure its critical military infrastructure, particularly its nuclear arsenal. According to Cooper, geo-confirmed videos support the claim that India’s strikes effectively cut off Pakistan’s access to its nuclear weapons, shifting the regional balance of power.While India has not officially confirmed targeting nuclear sites, the implications are significant. Cooper suggested that Pakistan’s defense capability has been seriously compromised, as the operation demonstrated the Indian Air Force’s superior coordination and preparedness. Although he declined to comment on radioactivity concerns, Cooper concluded that the strategic fallout clearly favors India.This strategy attack has reportedly resulted in a kind of situation where Pakistan is unable to access the nuclear base and is caught in deep trouble now.










# బాబర్ ఆజంను ట్రోల్ చేసిన ఇంగ్లాండ్ క్రికెటర్!



పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 మళ్లీ ప్రారంభం కానుంది. పీఎస్ఎల్ 2025 మే 17 నుంచి తిరిగి ప్రారంభమవుతుందని, ఫైనల్ మే 25న జరుగుతుందని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా టోర్నమెంట్ మధ్యలో ఆగిపోయింది. ఈ లీగ్ ప్రారంభానికి ముందు ఇంగ్లాండ్ బ్యాటర్ సామ్ బిల్లింగ్స్ బాబర్ ఆజంను ఆన్‌లైన్‌లో ట్రోల్ చేశాడు.

**బాబర్ ఆజంను ట్రోల్ చేసిన సామ్ బిల్లింగ్స్**

పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025లో సామ్ బిల్లింగ్స్ అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించగా.. బాబర్ ఆజం అత్యంత నెమ్మదిగా అర్ధ సెంచరీ చేశాడు. ఇంగ్లాండ్ బ్యాటర్ సామ్ బిల్లింగ్స్, పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజంను సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేశాడు. సామ్ బిల్లింగ్స్ ఇద్దరి రికార్డులను పోలుస్తూ ట్రోల్ చేశాడు. పీఎస్ఎల్ 2025లో సామ్ బిల్లింగ్స్ కేవలం 19 బంతుల్లోనే వేగవంతమైన అర్ధ సెంచరీ సాధించాడు. అదే సమయంలో బాబర్ ఆజం 47 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించడం ద్వారా అత్యంత నెమ్మదిగా అర్ధ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.సామ్ బిల్లింగ్స్ లాహోర్ ఖలందర్స్ తరఫున ఆడుతున్నాడు. సామ్ బిల్లింగ్స్ క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టుపై ఈ ఘనతను సాధించాడు. మరోవైపు పెషావర్ జల్మీ తరఫున ఆడుతున్న బాబర్ ఆజం ఇస్లామాబాద్ యునైటెడ్‌పై ఈ చెత్త రికార్డును సాధించాడు. ఒక క్రికెట్ పేజీ ఇద్దరు ఆటగాళ్ల రికార్డులను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. సామ్ బిల్లింగ్స్ దానిని మళ్లీ పంచుకున్నాడు.

**పీఎస్ఎల్ వాయిదా**

గతవారం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో టోర్నమెంట్ నిరవధికంగా ఆగిపోయింది. మ్యాచ్‌లు ఎక్కడ ఆడాలో ఇంకా నిర్ణయించలేదు. కొత్త తేదీలు, వేదికలను త్వరలో ప్రకటిస్తారు. మిగిలిన 8 మ్యాచ్‌లు పాకిస్థాన్‌లో మాత్రమే జరుగుతాయని భావిస్తున్నారు. అన్ని జట్లు ఈ సీజన్‌ను వీలైనంత త్వరగా ముగించాలని కోరుకుంటున్నాయి.

# ఆర్సీబీకి అదిరిపోయే న్యూస్.. జట్టులోకి మ్యాచ్ విన్నర్స్ ఎంట్రీ!

భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తల మధ్య వాయిదా పడిన ఐపీఎల్ 2025ను బీసీసీఐ వారం పాటు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఉద్రిక్తతలు తగ్గిపోవడం ఐపీఎల్ ఈ నెల 17 నుంచి పున:ప్రారంభం కానుంది. ఉద్రిక్తతల కారణంగా స్వదేశాల కు వెళ్లిపోయిన విదేశీ ప్లేయర్లు.. పరిస్థితులు సద్దుమణగడంతో తిరిగి భారత్‌కు చేరుకుంటున్నారు. బీసీసీఐ కొత్త షెడ్యూల్ ప్రకారం మే 17న తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఆర్సీబీకి కీలక విదేశీ ఆటగాడు భారత్‌కు తిరిగి వచ్చాడు.

ఆర్సీబీ జట్టులో చేరిన లుంగీ ఎంగిడి : ఐపీఎల్ 2025 వారం పాటు నిలిపివేయబడిన తర్వాత దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి భారత్‌కు తిరిగి వచ్చాడు. లుంగీ ఎంగిడి ఇండియాకు తిరిగి వచ్చి ఆర్సీబీ జట్టులో చేరాడు. లుంగీ ఎంగిడి పునరాగమనంతో ఆర్సీబీ, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఫాస్ట్ బౌలర్ రాబోయే మ్యాచ్‌లలో చాలా కీలక పాత్రను పోషించబోతున్నాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ హేజిల్‌వుడ్ తిరిగి రావడానికి మొగ్గు చూపడం లేదని తెలిసింది. ఈ క్రమంలో లుంగి ఎంగిడి ముఖ్య పాత్రను పోషించాల్సి ఉంటుంది.

ఈ ముగ్గురు కూడా..: ఇది కాకుండా ఆర్సీబీ తరఫున ఆడేందుకు మరో ముగ్గురు కీలక ఆటగాళ్లు కూడా భారత్‌కు తిరిగి వస్తున్నారు. ఆర్సీబీ జట్టు తరఫున ఆడుతున్న ఆర్సీబీ పవర్ హిట్టర్ రొమారియో షెపర్డ్ ఇండియాకు తిరిగి వస్తున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 14 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన సంగతి తెలిసిందే. రొమారియో షెపర్డ్ ఒకే ఓవర్లో 30 పరుగులు రాబట్టి అందరిని ఆశ్చర్యపరిచాడు. అతడితో పాటు ఇంగ్లాండ్‌కు చెందినజాకబ్ బెథెల్, లియామ్ లివింగ్‌స్టోన్‌కూడా ఆర్సీబీలో చేరబోతు న్నారు. ప్లేఆఫ్స్‌కు ఒక విజయం దూరంలో ఆర్సీబీ: ఐపీఎల్ 2025లో ఆర్సీబీ 11 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఆ జట్టు 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ప్రస్తుతం ఆర్సీబీ 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆర్సీబీ తదుపరి మ్యాచ్ మే 17న కోల్‌కతాతో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలవడం ద్వారా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలని జట్టు కోరుకుంటోంది.ఇదిలా ఉండగా.. కేకేఆర్ తరఫున ఆడుతున్న వెస్టిండీస్ ప్లేయర్లు ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్ కూడా మరికొన్ని గంటల్లో ఇండియాలో అడుగుపెట్టబోతున్నారు. ఇండియాకు వస్తున్న విషయాన్ని తెలియజేస్తూ ఆండ్రీ రెస్ట్ సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో ఆండ్రీ రస్సెల్‌తో పాటు రొమారియో షెపర్డ్, సునీల్ నరైన్, కేకేఆర్ మెంటార్ డ్వేన్ బ్రావో ఉన్నారు. న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ తిరిగి ముంబై జట్టులో చేరనున్నాడని తెలుస్తోంది.

# రామ్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. గ్లింప్స్‌తో హైప్ ఎక్కేలా ఉందే!




టాలీవుడ్ యంగ్ హీరో, ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని.. ఇప్పుడు తన అప్ కమింగ్ మూవీతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్న దర్శకుడు పి. మహేష్ బాబుతో ఆయన ప్రస్తుతం వర్క్ చేస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ గ్రాండ్ గా నిర్మిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. నేడు రామ్ పుట్టినరోజు సందర్భంగా.. శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ టైటిల్ ను అనౌన్స్ చేస్తూ.. గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. అంతా అనుకున్నట్లే ఆంధ్ర కింగ్ తాలుకానే ఫిక్స్ చేశారు.థియేటర్ వద్ద అభిమానుల సంబరాలు.. బాణసంచా కాల్పులు.. క్యూలైన్లలో టికెట్స్ కోసం ప్రజలు.. వంటి కోలాహల సీన్స్ తో గ్లింప్స్ ప్రారంభమైంది. అక్కడ యజమాని ఆంధ్రా కింగ్ సూర్య కుమార్ విడుదలకు టిక్కెట్ల కోసం ఫోన్లతో బిజీగా ఉంటారు. ఎమ్మెల్యే తాలూకా, కానిస్టేబుల్ తాలుకా అంటూ టికెట్స్ కావాలని అడుగుతుంటారు.అప్పుడే రామ్ సైకిల్ పై స్టైలిష్ ఎంట్రీ ఇస్తారు. ఆంధ్రా కింగ్ ఫ్యాన్స్ అంటూ 50 టిక్కెట్లు అడుగుతారు. వెంటనే యజమాని ఓకే చెప్పి ఇస్తారు. రామ్ తోటి అభిమానులతో థియేటర్ బయట ఆంధ్రా కింగ్ మూవీ (కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర) కటౌట్ ఎదుట సంబరాల్లో పాల్గొంటారు. అప్పుడు ఆంధ్ర కింగ్ అంటూ గట్టిగా నినాదిస్తారు.అప్పుడే టైటిల్ రివీల్ అవ్వగా.. ఆ విజువల్స్ తో గ్లింప్స్ ఎండ్ అయింది. ఇప్పుడు అందరినీ మెప్పిస్తోంది. అయితే స్టార్ హీరో అయిన రామ్.. ఇప్పుడు మరో స్టార్ హీరో ఫ్యాన్ గా యాక్ట్ చేయడం విశేషమే. సినిమాలో తన యాక్టింగ్ తో మెప్పించనున్నారని క్లియర్ గా తెలుస్తోంది. సినిమా కోసం పూర్తిగా మేకోవర్ చేసుకున్నట్లు కనిపిస్తోంది.సైకిల్ ను పార్క్ చేసే స్టైలిష్ విధానం వేరే లెవెల్. మహేష్ బాబు పి మరోసారి తన మార్క్ చూపించనున్నట్లు తెలుస్తోంది. రైటింగ్ తో ఆకట్టుకుంటారని అర్థమవుతోంది. సిద్ధార్థ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. వివేక్- మెర్విన్ బ్యాక్ గ్రౌండ్ జోష్ నింపుతోంది. మైత్రీ రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవరాల్ గా గ్లింప్స్.. సినిమాపై మంచి అంచనాలు పెంచుతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.

# చీరందంలో మాళవిక మైమరిపించేలా!

కేరళ కుట్టీ మాళవిక మోహనన్ టాలీవుడ్ ఎంట్రీకి ముందే తెలుగు ఆడియన్స్ ని ఊపేస్తోంది. రాజాసాబ్ తో టాలీవుడ్ లో లాంచ్ అవుతున్నా? ఆ సినిమా తో సంబంధం లేకుండా క్రేజీ బ్యూటీగా మారిపోతుంది. ఎప్ప టికప్పుడు కొత్త కొత్త ఘాటు పోజులతో ఇంటర్నెంట్ సంచనలంగా మారడంతోనే ఇది సాధ్యమైంది. మాలీవుడ్..బాలీవుడ్ లో ఎలాగూ క్రేజ్ ఉంది. ఆ క్రేజ్ సైతం టాలీవుడ్ కి కలిసొస్తుంది.రెండు పరిశ్రమల్లో ఇప్పటికే గ్లామర్ గేట్లు తెరిచేసేంది. సందర్భం వచ్చినప్పుడల్లా చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. క్లీవేజ్ అందాలతో...థైషోస్ తో యువతని ఆకర్షిస్తుంది. ఇన్ స్టాలో సంచలనంగా మారు తుంది. సంప్రదాయ దుస్తుల్లో కనిపించడం చాలా అరుదు. తాజాగా అమ్మడు చీరందంలో తళుకులీన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో అమ్మడు బ్లాక్ అండ్ బ్లాక్ అమ్మడి స్కిన్ టోన్ తళత ళలాడిపోతుంది. చేతిలో మినీ హ్యాండ్ బ్యాగ్ అంతే హైలైట్ అవుతుంది.నలుపు రంగు చీరపై మ్యాచింగ్ అదే రంగు రవిక ధరించి హొయలు పోయింది. చేతిలో స్మార్ట్ ఫోన్ తో సెల్ఫీలు దిగుతూ రకరకాల భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చింది. పెదాలకు ఎర్రని లిప్ స్టిక్.. ఐబ్రోస్ మధ్య లో ఎర్రటి స్టికర్.. చెవులకు ధరించిన బులకాలు మాళవిక అందాన్ని రెట్టింపు చేసాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. మాళవిక సోషల్ మీడియా అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.ఆ సంగతి పక్కనబెడితే మాళవిక రాజాసాబ్ ఎప్పుడు రిలీజ్ అవుదుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. కొంత మంది భామలు ఆన్ సెట్స్ ఉండగానే రెండు..మూడు ఛాన్సులం దుకుంటే? ప్రభాస్ సరసన నటించినా మాళవికకు తెలుగులో కొత్త అవకాశాలు రాలేదు. అయితే బాలీవుడ్ లో మాత్రం ఛాన్సులు బాగానే అందుకుంటుంది.



# ఆ డైరెక్టర్‌తో శ్రీవిష్ణు సినిమా ?

గతేడాది ఇండిపెండెన్స్ వీక్ లో గట్టి పోటీ మధ్య రిలీజ్ అయిన ఆయ్ సినిమా ఆ రేసులో ఉన్న సినిమాలన్నింటినీ వెనక్కి నెట్టి మరీ విన్నర్ గా నిలిచింది. చిన్న సినిమాగా రిలీజైన




ఆయ్ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలవడంతో పాటూ కమర్షియల్ గా కూడా బాగా వర్కవుట్ అయింది. నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతో అంజి అనే కొత్త డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు.మొదటి సినిమా అయినా అంజి ఈ సినిమాతో అందించిన ఎంటర్టైన్మెంట్ ఆడియన్స్ కు చాలా బాగా నచ్చడంతో ఈ సినిమాను విన్నర్ గా నిలిపారు. ఆయ్ తర్వాత ఇప్పటివరకు అంజి రెండో సినిమాను అనౌన్స్ చేసింది లేదు. ఈ నేపథ్యంలో అంజి ఇప్పుడు తన రెండో సినిమాకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.ఆయ్ సినిమా బ్యానర్ గీతా ఆర్ట్స్ లోనే అంజి ఈ సినిమాను కూడా చేయనున్నటు సమాచారం. అయితే ఈసారి హీరోగా మంచి ఫామ్ లో ఉన్న శ్రీవిష్ణు ఫిక్స్ అయ్యాడంటున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా మేకర్స్ నుంచి రానుందని తెలుస్తోంది. రీసెంట్ గానే సింగిల్ తో మంచి హిట్ అందుకున్న శ్రీవిష్ణు ఇప్పుడు ఫుల్ జోష్ లో ఉన్నాడు.ఆ జోష్ లోనే వరుస పెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. ఎంటర్టైనర్మెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రెస్ గా మారిన శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, కామెడీ టైమింగ్ కు అంజి స్టైల్ కామెడీ పడితే వారిద్దరికీ మంచి సింక్ కుదురుతుంది. శ్రీవిష్ణు తో ఆయ్ లాంటి గోదావరి బ్యాక్ డ్రాప్ సినిమా చేస్తే ఆ సినిమా కచ్చితంగా హిట్ అవడం ఖాయం.సింగిల్ సినిమాతో శ్రీవిష్ణు కు, గీతా ఆర్ట్స్ కు మధ్య మంచి బాండింగ్ కుదిరింది. సింగిల్ మూవీ బాగా ఆడి గీతా ఆర్ట్స్ కు మంచి లాభాలను అందిస్తుంది. సింగిల్ ను గీతా ఆర్ట్స్ ప్రమోట్ చేసిన విధానంతో పాటూ ఆ సినిమాలోని కంటెంట్ ఆడియన్స్ ను మెప్పించడం వల్ల ఆ సినిమా హిట్ గా నిలిచి శ్రీవిష్ణు మార్కెట్ ను మరికొంత పెంచింది. అందుకే అదే బ్యానర్ లో మరో సినిమా చేయడానికి శ్రీవిష్ణు కూడా ఆసక్తి చూపిస్తున్నాడని టాక్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM